303162 SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H. NO. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 55, సంచిక 90

విజయవాడ, శనివారం 29—6—1968 THE ANDHRA PATRIKA MORNING ** 6 పుటలు 12 పైసలు

ఆంధ్ర సచిత్ర వార పత్రిక
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో
తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది.
ప్రతివారం తప్పక చదువుచున్నారా?

68-69 వార్షిక ప్రణాళికకు కేంద్రసహాయం రు. 37.3 కోట్లకు తగ్గింపు

రాష్ట్రప్రభుత్వం తీవ్ర అధిక్షేపణ: ప్రణాళికా మంత్రి వెల్లడి

రు. 53 కోట్లు సహాయం చేయకపోతే అభివృద్ధి పథకాల అమలు సాధ్యం కాదని వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 28

ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన 1968-69 వార్షిక ప్రణాళికకు కేంద్ర సహాయాన్ని తగ్గించినందుకు భారతప్రభుత్వానికి రాష్ట్రప్రభుత్వం తీవ్ర నిరసన తెలియజేసిందని నేడు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ప్రణాళికాశాఖా మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి వెల్లడించారు.

1967—68 రాష్ట్ర వార్షిక ప్రణాళికకు కేంద్ర ప్రభుత్వం రు 57.5 కోట్లు సహాయం చేసిందనీ, కాని యీ సంవత్సరం యీ సహాయమొత్తాన్ని రు. 37.50 కోట్లకు తగ్గించిందనీ శ్రీ నారాయణరెడ్డి తెలిపారు. కాని దీనిపై యీ సంవత్సరం ప్రణాళికకు రు 53 కోట్లు సహాయం చేయకపోతే, అభివృద్ధి కార్యక్రమాలు స్తంభించి పోగలవనికేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు.

శ్రీ పి. ఒ. సత్యనారాయణరాజు అడిగిన ఒక ప్రశ్నకు ప్రణాళిక శాఖా మంత్రి జవాబిస్తూ, 1968—69 వార్షిక ప్రణాళికకు రు 72.13 కోట్లు పెట్టబడిని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిందని చెప్పారు. ఈ ప్రణాళిక మొత్తాన్ని తగ్గించాలని ప్రణాళికా సంఘం ఒత్తిడి చేసిందనీ, రు 56.05 కోట్లు ప్రణాళికకు యీ సంఘం అంగీకరించిందనీ, ఈ మొత్తంలో కేంద్ర సహాయం రు. 37.30 కోట్లు అనీ ఆయన చెప్పారు. రాష్ట్ర వనరులు రు 18.75 కోట్లు అని ప్రణాళికా సంఘం అంచనా వేసిందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం కోరినట్లుగా అదనపు సహాయాన్ని సిఫారు చేయడానికి ప్రణాళికా సంఘం నిరాకరించే పక్షంలో, ప్రణాళిక వనరులలో లోటును ప్రభుత్వం ఏ విధంగా భర్తీ చేస్తుందని పలువురు సభ్యులు అడిగారు.

ఈ ఏడాది ప్రణాళికకు రు 53 కోట్లు కేంద్ర సహాయాన్ని పొందగలమనే రాష్ట్ర ప్రభుత్వం ఆశిస్తున్నదని ప్రణాళికా మంత్రి సభ్యులకు హామీ యిచ్చారు.

కేంద్రం రు 53 కోట్లు సహాయం ఇస్తే తప్ప, కొత్త పనులను చేపట్టే వీలు లేదనీ, అంతేకాక అమలులో ఉన్న పథకాలను పూర్తిచేయడం కూడా సాధ్యం కాదన్నారు.

నాగార్జునసాగర్ ప్రాజక్టుకు, యిచ్చిన అదనపు సహాయాన్ని, దుర్భిక్ష ప్రాంతాలకు యిచ్చిన సహాయాన్ని కూడా యీ ఏటి ప్రణాళిక పెట్టుబడిలో చేరుస్తారా అని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి జోక్యం చేసుకుని, నిర్మాణం పూర్తయ్యే దశలో ఉన్న మేజర్ ప్రాజక్టులకు యిచ్చే సహాయం క్రింద కేంద్రప్రభుత్వం నాగార్జునసాగర్‌కు రు 55 కోట్లు అదనపు సహాయం యిచ్చిందని తెలిపారు. దుర్భిక్ష ప్రాంతాలకు చేసిన సహాయం కూడా రాష్ట్ర ప్రణాళిక పెట్టుబడిలో చేరదని ఆయన తెలిపారు.

—:o:—

దుర్భిక్ష ప్రాంతాల సహాయానికి రు 4.25 కోట్లు

అసెంబ్లీలో వి. బి. రాజు వెల్లడి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 28 : రాష్ట్రంలోని దుర్భిక్షపీడిత, కొరత ప్రాంతాల సహాయానికిగాను 4.25 కోట్ల రూపాయలు కేటాయించబడినవని రెవిన్యూమంత్రి శ్రీ బి.వి. రాజు నేడు రాష్ట్ర శాసనసభలో శ్రీ బి. మహానంద ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి బదులుచెబుతూ పేర్కొన్నారు. ఇందులో మూడు కోట్ల రూపాయలు సహాయ చర్యలకు ఉద్దేశించబడిందని మిగతాది ఋణాలు, సబ్సిడీలుగా ఇవ్వబడుతుందని ఆయన తెలిపారు.

నెల్లూరుజిల్లాను గురించి ప్రస్తావిస్తూ, దుర్భిక్షపీడిత భాగాల సహాయానికి 26 లక్షల 15 వేల రూపాయలుకేటాయించబడినవని ఆయన తెలియజేశారు. ఈ ఏడాది అక్టోబరు వరకు సహాయ చర్యలు కొనసాగించాలని ప్రభుత్వము నిశ్చయించిందన్నారు.

అంతకుముందు శ్రీ మహానంద మాట్లాడుతూ, నెల్లూరు జిల్లాకు చెందిన కనిగిరి దర్శి, పొదిలి తాలూకాల ప్రజలు అనుభవిస్తున్న ఇబ్బందులను గురించి ప్రస్తావించారు.

శాసన మండలి ఎన్నికలు :

కాసు వెంగళరెడ్డి, బ్రహ్మయ్య, రామస్వామి ప్రభృతుల ఎన్నిక

కాంగ్రెస్‌కు 7, ప్రతిపక్షాలకు 3 స్థానాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జూ 28:

ఆంధ్రప్రదేశ్ శాసనసభ నియోజకవర్గం నుండి శాసన మండలిలోని 10 స్థానాలకు జరిగిన ద్వైవార్షిక ఎన్నికలలో ఏడుగురు కాంగ్రెస్ అభ్యర్థులు, ముగ్గురు ప్రతిపక్షాల అభ్యర్థులు విజయం పొందారు.

మొదటి బాలెట్‌లో నలుగురు కాంగ్రెస్ అభ్యర్థులు, ఇద్దరు ప్రతిపక్షాల అభ్యర్థులు గెలుపొందగా, రెండవ లెక్కింపులో ముగ్గురు కాంగ్రెస్ అభ్యర్థులు ఒక ఇండిపెండెంటు అభ్యర్థి ఎన్నికైనారు.

ముఖ్యమంత్రి సోదరుడు శ్రీ కాసు వెంగళరెడ్డికి అందరికంటే అత్యధికంగా—29 మొదటిప్రిఫెరెన్సు—వోట్లు వచ్చాయి.

పదిస్థానాలకు ఎన్నికైన అభ్యర్థుల పేర్లు: శ్రీయుతులు తోట రామస్వామి (పంచాయితీ రాజ్య మంత్రి) త్రిపాటి బ్రహ్మయ్య (శాసన మండలి అధ్యక్షుడు) కాసు వెంగళరెడ్డి, ఎం. ఎల్. క్యామారావు, వి. సి. ఆర్. కె. యాదీంద్ర (వెంకటగిరి కుమార రాజా) రహిమాముఖాను, వి. పురుషోత్తమరెడ్డి (సిరంతా కాంగ్రెస్ సభ్యులు) గుంటూరు బాపనయ్య (అతనాకమ్యూనిస్టు) కె. శోభయ్య (స్వతంత్ర) జి. వి. సుధాకరరావు (ఇం)

ఇండిపెండెంటు అభ్యర్థిగా పోటీచేసిన శ్రీ జి. మాలకొండారెడ్డి (ప్రస్తుత సభ్యుడు) శ్రీ భవాని ప్రసాద్ పోటీపడ్డారు.

శ్రీ భవాని ప్రసాద్‌కు ఒక్కవోటుగూడా రాలేదు. మొదటి లెక్కింపులోనే కాంగ్రెస్ అభ్యర్థులందరు గెలుపొందటానికి వీలుగా వోట్లను సర్దుబాటుచేయబడ్డాయి, ముగ్గురు అభ్యర్థులు మొదటి అర్హతలో గెలవక పోవటం చాలా మంది కాంగ్రెస్ వారికి ఆశ్చర్యం కలుగజేసింది.

మూడో రౌండులో 24 వోట్లలో 11 మంది ప్రతిపక్షాలకు శ్రీ శోభయ్య గెలుపొందటం కూడా ఆశ్చర్యంగానే వున్నది. ఇది వరకు జన కాంగ్రెస్‌తో చేసుకున్న ఒక ఒప్పందం ప్రకారం జనకాంగ్రెస్ మద్దతుతో పోటీ చేస్తున్న ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ సుధాకరరావుకు 13 వోట్లు ఇవ్వాలని స్వతంత్ర పార్టీ నిర్ణయించింది.

శాసనసభలోని 286 మంది సభ్యులలో ఇద్దరు కాంగ్రెసు, ఒక స్వతంత్ర సభ్యుడు ఎన్నికలో పాల్గొనలేదు. శ్రీ ప్రగడ కోటయ్య నగరంలో లేరు. మరో కాంగ్రెస్ సభ్యుడు శ్రీ పి. నరసారెడ్డి 10 నిముషాలు ఆలస్యంగా వచ్చినందున వోటు చేయడానికి అనుమతింపబడలేదు.

మూడు వోట్లు చెల్లని వని ప్రకటించారు. చెల్లని వోట్లలో శ్రీ బ్రహ్మయ్య, శ్రీ జి.వి. సుధాకర్, శ్రీ కె. శోభయ్యకు తలా ఒకటి వచ్చాయి.

—:o:—

కేరళ ఉద్యోగులకు డి. ఎ. పెంపుదల

త్రివేండ్రం, జూన్ 28 : కేరళ ప్రభుత్వం తన ఉద్యోగులకు, కేంద్రోద్యోగులతో సమానంగా వుండేటట్లు కరువుభత్యం పెంచింది.

ఈ పెంపుదల 1968 జూన్ ఒకటినుండి అమలులోకి వస్తుంది. దీనివలన ప్రభుత్వానికి సంవత్సరానికి 2.26 కోట్ల రూపాయలు ఖర్చు కానున్నది.



ఆంధ్ర అసెంబ్లీలో 6 గురు ఎం.పి.లపై హక్కుల తీర్మానం

సభాపతి తీర్పు వాయిదా

హైదరాబాద్, జూన్ 28:

హరిజనులపై రాష్ట్ర ఆహార, వ్యవసాయ శాఖామంత్రి శ్రీ తిమ్మారెడ్డి ప్రకటన చేసినట్లు ఒక ఢిల్లీపత్రిక ప్రచురించిన వార్తఆధారంగా, రాష్ట్రమంత్రిని విమర్శించినందుకు ఆరుగురు లోక్‌సభ సభ్యులపై నేడు శాసనసభలో ప్రతిపాదించబడిన హక్కుల తీర్మానంపై తమ తీర్పును సభాపతి వాయిదా వేశారు.

ఇదే సందర్భంగా "సెంట్రియాట్" పత్రికపై శ్రీ బి. పాపిరెడ్డి, శ్రీ డి. వెంకటేశం విలేఖరిపై ప్రతిపాదించబడిన మరో హక్కుల తీర్మానంపై కూడ సభాపతి తమ తీర్పును వాయిదా వేశారు.

అయితే సభాపతి రాజ్యాంగం 105వ అధికరణను పేర్కొంటూ, యీ అధికరణ ప్రకారం పార్లమెంటు సభలలో ఆ సభ్యులు చేసే ప్రకటనలపై హక్కుల సమస్య ఉత్పన్నం కాదని తెలిపారు. ఆ సభ్యులపై తగిన చర్య తీసుకోవలసిందని లోక్‌సభను కోరుతూ శాసన సభ ఒక తీర్మానాన్ని మాత్రం ఆమోదించ వచ్చునన్నారు.

హక్కుల తీర్మానాన్ని ఫిబ్రవరి డెమొక్రాటిక్ పార్టీకి చెందిన డాక్టర్. టి. ఎస్. సంజీవయ్య, శ్రీ తిమ్మారెడ్డి, శ్రీ బి. పాపిరెడ్డి, శ్రీ డి. వెంకటేశం ప్రతిపాదించారు. యిదార్థాలు తెలిపికోకుండాను, సభ్యులకి తన వాదం చెప్పుకోనీ—ముఖ్యంగా అది యీ శాసన సభ హక్కులకు సంబంధించిన విషయమైనప్పుడు—అవకాశాన్ని ఇవ్వకుండా యీ సభ సభ్యుడయిన శ్రీ తిమ్మారెడ్డిపై నిందారోపణ వైపు భావను ఉపయోగించి సందుకు యీ హక్కుల తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు.

పార్లమెంటు సభ్యులపై హక్కుల తీర్మాన ప్రతిపాదకులలో ఒకరయిన డాక్టర్ మూర్తి మాట్లాడుతూ, పార్లమెంటు బాధ్యతాయుతమైన సంస్థ అనీ, అక్కడ చేసే ఏ ఉపన్యాసానికైనా దేశ వ్యాప్తంగా ప్రభావం ఉంటుందని అన్నారు. వారు ఒక రాష్ట్ర మంత్రిని విమర్శించినప్పుడు, పరిపాలనా వ్యవస్థ నైతికంగా దెబ్బతింటుందన్నారు. ఈ శాసన సభకు కూడా కొన్ని హక్కులున్నాయనీ, తామెకూడా విమర్శించవచ్చుననీ, కాని దీని ప్రభావాన్ని మనం గుర్తించవలసి ఉన్నదని అన్నారు. నేడు శ్రీ తిమ్మారెడ్డి రాజీనామా లేదు ఇతరులను విమర్శించకుండా వారిని ఏదీ లేదన్నారు. యిదార్థాలను తెలిపికోకుండా, కేవలం ఆరోపణలపై వారు యీ విధంగా మాట్లాడుతూ ఉండవలసిం దన్నారు.

శ్రీ తిమ్మారెడ్డిని "కొట్టాలి", "అలాగయితే ఇక్కడికి తీసుకురండి" వంటి మాటలు అధ్యంతరకరమైనవి వచ్చాయి. చేతలతో మిగిలిన 14 శాసనసభలు ఒకటి రెండు నిముషాలు కొంటూంటే, ఇలాగ ఏ విధంగా ఉంటుందని ప్రశ్నిస్తూ, సుస్థిర జాతీయతకు విఘాతం అని దోరణం ఇవ్వవన్నారు.

రెండోరోజులపాటు—ఆంధ్ర ముఖ్యమంత్రి దర్యాప్తు జరిపి, సమగ్ర సంగతులను—పార్లమెంటు సభ్యులు లాగవలెనే, జరగకూడదు ఏమిటి అని ఆయన అడిగారు.

సభాపతి : ప్రాథమికంగా నేరం ఉన్నదో లేదో చూడాలి. 105వ అధికరణ ప్రకారం, పార్లమెంటు సభ్యులపై కోర్టులో చర్య ఏదీ తీసికొనే వీలులేదు. అదేవిధంగా ఈ సభలో చేసే ప్రసంగం ఏదీ పార్టీల ఉల్లంఘనదాదు. ఏ సభ్యుడయినా బాధపడితే, దానిని గురించి

(మిగిలా 5 వ పేజీలో)

చైనాలో మూకుమ్మడి ఉరితీతలు

హాంగ్‌కాంగ్, జూన్ 28 : కాంటన్‌కు సమీపంలో గల కాన్‌సెన్‌ట్రేషన్ క్యాంపులో మూకుమ్మడిగా ఉరితీయబడిన వారి భౌతిక దేహాలు ఈ వారంలో హాంకాంగ్ తీరానికి చేరవచ్చునని కాంటన్ నుంచి వచ్చిన చైనా వయాణీకులు పేర్కొన్నారు.

మూకుమ్మడి హత్యాకాండ జరిగిన ప్రదేశం వరదల ప్రాంతంలో కలదని అక్కడి శవాల్ని వరదలలకి మునిగి కొట్టుకు రావచ్చునని, పెరల్ నదిముఖద్వారంఇంకాశవాలతోనే నిండిఉంటుందనితాము భావిస్తున్నట్లు ప్రయాణీకులుచెప్పారు.

నడింపల్లి నరసింహారావు, చేబ్రోలు హనుమయ్యల గెలుపు

గుంటూరు పురపాలకసంఘం ఎన్నికల తొలి ఫలితాలు: ఫ్రంట్ కు 2, సమితికి 3 స్థానాలు లభ్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, జూన్ 28 : ఈ పురపాలక సంఘానికి నిన్న జరిగిన ఎన్నికలలో ఈరోజు మధ్యాహ్నంవరకూ 5 స్థానాల ఫలితాలు ప్రకటించారు. ఇందులో 3 స్థానాలు శ్రీ నడింపల్లి నరసింహారావుగారి ప్రజాసమితికి, 2 స్థానాలు శ్రీ చేబ్రోలు హనుమయ్యగారి సిటిజన్స్ ఫ్రంట్‌కు లభించాయి.

1వ వార్డు జనరల్ స్థానానికి శ్రీ నడింపల్లి నరసింహారావు, 2వ వార్డు జనరల్ స్థానానికి శ్రీ చేబ్రోలు హనుమయ్య ఎన్నికైనారు.

1వ వార్డు జనరల్ స్థానం : పోలైన వోట్లు : 2274. చెల్లనివోట్లు : 56. శ్రీ నడింపల్లి నరసింహారావు (ప్రజా) 1512, వాపాలి సూర్యనారాయణ (సి.ఫ్రం) 691. మల్లాది రామమూర్తి 15. చివరి అభ్యర్థికి ధరావతు పోయింది.

రిజర్వుడు స్థానం :— పోలైనవోట్లు : 2274. చెల్లనివోట్లు : 48. శ్రీమతి అంబమ్మ (ప్రజా) 1488. శ్రీమతి సువందమ్మ (సి.ఫ్రం) 632 శ్రీమతి క్షమమ్మ : 106. చివరి అభ్యర్థికి ధరావతు పోయింది.

2వ వార్డు:— పోలైన వోట్లు : 2265. చెల్లనివోట్లు : 65. శ్రీ చేబ్రోలు హనుమయ్య (సి.ఫ్రం) 1467. జొన్నలగడ్డ జోషి (ప్రజా) 733.

రిజర్వుడుస్థానం : — పోలైనవోట్లు : 2135. చెల్లనివోట్లు : 130. నకిరికేడి పురిత్యం (సి.ఫ్రం) 1307. పిందు బాబూరావు (ప్రజా) 721. పిల్లల దండయ్య 12. మాదాల నాగయ్య : 14. పి. రామదాసు : 70. గాలి సుబ్బారావు : 11. చివరి అభ్యర్థికి ధరావతు పోయింది.

3వ వార్డు:— పోలైనవోట్లు : 2439. చెల్లనివోట్లు : 71. కాకాని పాపిరెడ్డి (ప్రజా) : 1616. లక్ష్మి వెంకటలక్ష్మి (సి.ఫ్రం) : 761. కమిరం పున్నయ్య : 160. జొన్నలగడ్డ యోబు : 31. చివరి ఇద్దరికి ధరావతు పోయింది.

విశాఖలో

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, జూన్ 28 : 39 పురపాలక సంఘ నియోజకవర్గాలలో 31 వార్డులలోను నిన్న పోలింగ్ జరిగింది. మూడు వార్డులలో అల్లరులు జరుగుతాయేమో అనుకొన్నారు. సకాలంలో పోలీసులువచ్చి పరిస్థితి అదుపులో వుంచారు. దొంగవోట్లు వేయడం సాధ్యం కాలేదు.

39 స్థానాలకు 138 మంది అభ్యర్థులు పోటీచేశారు. నేడు లెక్కింపు ప్రారంభమైంది. మొదటివార్డులో డాక్టర్ టీస్, రెండవవార్డులో పంకాయల వెంకటరంగనాయకులు నెట్టి ఎన్నికైనారు.

దుర్భిక్ష నివారణకు రూ. 200 కోట్లు

4వ ప్రణాళికలో కేటాయించాలని కేంద్రానికి రాష్ట్రం విజ్ఞప్తి : అసెంబ్లీలో మంత్రివివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 28 :

భూగర్భ జలాన్వేషణకు 40 కోట్ల రూపాయలను ఆంధ్ర, మైసూరు, మహారాష్ట్ర, మద్రాసు రాష్ట్రాలలో శాశ్వత ప్రాతిపదికపై దుర్భిక్ష పరిస్థితులను నివారించే పథకాలను అమలు జరిపేందుకు 200 కోట్ల రూపాయలను నాల్గవ ప్రణాళికలో కేటాయించవలసిందిగా రాష్ట్రప్రభుత్వం యిప్పటికే కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ నివేదిస్తున్నది.

రాష్ట్ర ప్రణాళికా శాఖ మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి నేడు శాసన సభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఈ విషయాన్ని తెలియ జేశారు.

ఈ మొత్తాన్ని రాష్ట్రాల ప్రణాళికలలో నిమిత్తం లేకుండా ఖర్చు బెట్టవలసిందని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి జోక్యం చేసుకొని మాట్లాడుతూ శాశ్వత దుర్భిక్ష నివారణ చర్యల విషయంలో మొత్తం పరిస్థితి అంతా యిప్పుడు గందరగోళంగా వున్నదని అన్నారు.

దుర్భిక్ష నివారణ పథకాలకు ఎంత మొత్తాన్ని కేటాయించాలి, ఏయే పథకాలపై చేర్చాలి అనే విషయాన్ని నాల్గవ ప్రణాళిక ముసాయిదాను రూపొందించే సమయంలో పరిశీలించగలరని ఆయన అన్నారు.

ప్రస్తుతానికి దుర్భిక్ష పరిస్థితుల శాశ్వత నివారణ పథకాలు జాతీయ ప్రణాళికలో భాగంగా వుండాలని జాతీయ అభివృద్ధిమండలి సమావేశంలో తాను చెప్పానని ఆయనతెలిపారు.

నాల్గవ ప్రణాళికలో ఈ పథకాలకు ఎంత మొత్తాన్ని కేటాయించేది యిప్పుడు తాను ఖచ్చితంగా చెప్పలేనని ఆయన అన్నారు. నాల్గవ ప్రణాళిక ఖరారు అయినప్పుడే యిది తేలగలదని ఆయన చెప్పారు.

అంతకు ముందు శ్రీ ఎ. మాధవరావు మరి యిద్దరు ఆడిగిన ప్రశ్నలకు ప్రణాళికా శాఖామంత్రి సమాధాన మిస్తూ, కేంద్రానికి చెందిన నిపుణుల బృందం ఒకటి 1968 మార్చిలో అనంతపురం జిల్లాను సందర్శించినదని, అక్కడ దుర్భిక్ష పరిస్థితులను నివారించడానికి కొన్ని నిర్మాణాత్మకమైన సూచనలు చేసిందని చెప్పారు.

క్రమ పద్ధతిలో ఒక కార్యక్రమం వేసుకొని భూగర్భ జలాలను గురించి సర్వేలు, పరిశోధనలు జరపాలని మధ్యతరగతి చిన్నతరగతి నీటి పారుదల ప్రాజెక్టుల పరివాహక ప్రాంతాలలో జలసంపద గురించి పరిశోధన జరపాలని, నీటిపారుదల పథకాలకు అదనపు కార్యక్రమం రూపొందించాలని, చెరువులో ప్రభుత్వం బావులను త్రవ్వాలని, నదులు కాలువలనుంచి లిఫ్ట్ ఇరిగేషన్ పాకల్యాలను కల్పించాలని, హెడ్ వాటర్ టాంకులను నిర్మించాలని, కాల్వలను త్రవ్వాలని, అనంతపురం జిల్లా విషయమై నిపుణుల బృందం సూచించినట్లు ఆయన వివరించారు.

కృష్ణా తూర్పుడివిజన్ దాల్వా ఆయకట్టు

హైదరాబాద్, జూన్ 28: కృష్ణా తూర్పు డివిజనులో దాల్వాసంటు ఆయకట్టు స్థిరీకరణసూత్రాలు ప్రస్తుతం పరిశీలనలో వున్నాయనీ, వాటిని వీలైనంత త్వరలో సిద్ధం చేయగలమని శాసనసభలో నేడు నీటిపారుదల శాఖా మంత్రి శ్రీ సిద్ధారెడ్డి పేర్కొన్నారు.

ఆయకట్టు స్థిరీకరణ సూత్రాలు సిద్ధం చేసిన తరువాత కృష్ణా తూర్పు డివిజనులో ఎంతమేరకు భూమి దాల్వాసంటుకు లభిస్తుందో తేలుతుందని ఆయన చెప్పారు.

బారత్ కు రు. 28.8 కోట్ల ఋణం

బ్రిటన్ మంజూరు

న్యూఢిల్లీ, జూన్ 28: బ్రిటన్‌తో నేడు కుదుర్చుకొన్న రెండు ఋణ సహాయక ఒప్పందాలక్రింద భారత్‌కు 28.8 కోట్ల రూపాయలు (160 లక్షల పౌనులు) లభిస్తాయి.

85 లక్షల పౌనుల మేరకుగల మొదటి ఋణం సాధారణ ప్రయోజనాలకోసం 75 లక్షల పౌనుల మేరకు గల రెండవ ఋణం, ఋణాల చెల్లింపు ఉదే శించబడినాయి.

విజయవాడ మంచినీటి సప్లయి

పథకాలకు బ్యాంకుల నిధులు

పురపాలకసంఘం ప్రతిపాదనలు పంపితే ప్రభుత్వం పరిశీలన : మంత్రి హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 28 : విజయవాడలో మంచినీటిసరఫరా అభివృద్ధిప్రణాళికలు చేపట్టేందుకు పబ్లిక్ బ్యాంకులు, సెడ్యూల్డ్ బ్యాంకుల ద్వారా నిధులను సమకూర్చుకొనుటకు పట్టణ మ్యునిసిపాలిటీ ప్రతిపాదనలు పంపితే యెడల ప్రభుత్వం వాటిని పరిశీలించుటకు సిద్ధంగా ఉన్నదని మ్యునిసిపల్ పరిపాలనా మంత్రి శ్రీ ఎన్. వెంచురామానాయుడు ఇవేళ శాసనసభలో వెల్లడించారు.

దర్యాప్తు కూర్చి అయినదనీ, విజయవాడ మంచినీటి సరఫరాకు పథకాలు తయారు చేయబడుతున్నవనీ, అయితే నిధులు తక్కువగా ఉండటంవలన ప్రభుత్వం అన్ని పథకాలను ఒక్కసారిగా అమలు చేయలేకపోవచ్చునని, అందువలన ఆ పథకాలను నాల్గు దశలలో అమలు చేయాలని నిర్ణయించామనీ శ్రీ వెంచురామానాయుడు తెలియ జేశారు.

ఈ పథకాల అమలు పరిగిసేటట్లు విజయవాడలో రోజుకు 90 లక్షల గ్యాలనుల నుండి నీరు సరఫరా కాగలదని ఆయన పేర్కొన్నారు. దీనివలన సుమారు 3 లక్షల మంది ప్రజలకు రోజుకు, తలకు 30 గ్యాలనుల వంతున మంచి నీటిని సప్లయి చేయటం జరుగుతుందని అంచనా వేయబడింది. ప్రస్తుతం తలకు 17 గ్యాలనుల నీరు మాత్రమే సప్లయి అవుతున్నది.

ప్రస్తుతం విజయవాడలో మంచినీటి సప్లయిపద్ధతి 1961 జనాభాలెక్కల ప్రకారం 2.3 లక్షల మందికి రోజుకు 40 లక్షల గ్యాలనులు సప్లయి అయేటట్లుగా నమూనా చేయబడినదనీ, కాని జనాభా విపరీతంగా పెరగటం వలన ఇప్పటికున్నట్లు స్థితిలో సప్లయికి సరిపోక్కుట లేదని అన్నారు.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు ప్రవేశపెట్టిన సావధాన తీర్మానానికి జవాబిస్తూ మంత్రి పై సమాధానం తెలియజేశారు.

ప్రస్తుతం ఉన్న మంచినీటి సప్లయి పద్ధతికి రు 55 లక్షలు ఖర్చు చేశారు కాని నగర జనాభాకుకూడా నీరు సరిపోవటంలేదని డాక్టర్ చలపతిరావు పేర్కొన్నారు. వాటర్ డిస్ట్రిబ్యూషన్ మెయిన్‌ల కొరతవలనే ఇలా జరుగుతున్నది అని చెప్పారు.

ఆంధ్రపత్రిక చందాదారులకు విజ్ఞప్తి

పోస్టలు డిపార్టుమెంటువారు వార్తాపత్రికలపై కూడ పోస్టేజి 15 5-1968 తేదీ నుండి విపరీతంగా పెంచారు. 2 పైసలు మాత్రమేయున్న పోస్టేజి 15-5-1968 తేదీ మొదలు 5 పైసలకు పెరిగినది. ఈ కారణమువే ఆంధ్రపత్రిక (Daily and Sunday Edition) పోస్టలు చందారేట్లను 1-7-1968 నుండి ఈ క్రింద సుదపరించిన విధముగా పెంచవలసిన అగత్య మేర్పడినది. స్థానికంగా మా చందారేట్లలో ఏ మార్పును లేదు.

మా పోస్టలు చందాదారులు ఈ మార్పును గుర్తించి తమ చందా పైకమును క్రొత్తరేట్ల ప్రకారం పంపి ఎప్పటివలె మాతో సహకరించగలరని ఆశిస్తున్నాము.

1-7-68 మొదలు ఆంధ్రపత్రిక పోస్టలు చందా రేట్లు

	రూ.	పై.
సంవత్సర చందా	62	00
అర్ధ సంవత్సర చందా	31	00
మూడుమాసముల చందా	15	50
ఒక నెల చందా	5	25

గమనిక: ప్రస్తుత చందాదార్ల పైకమును పై రేట్ల కనుగుణంగా 1-7-1968 నుండి సవరించబడును.

నెం. 7, తంబు చెట్టి వీధి, మద్రాసు - 1.

మేనేజరు, ఆంధ్ర పత్రిక.

ఆంధ్రా యూనివర్శిటీ నోటిఫికేషన్

ఈ క్రింద వివరించిన, వాల్తేరు నందలి కూడా యూనివర్శిటీ కాలేజీలున్ను, 1968—69 విద్యా సంవత్సరమునందు తేది 1 ఆగస్టు 68 నుండి తెరువబడును. కాబట్టి యీ కాలేజీల యందలి యీక్రింద వివరించియున్న వివిధ కోర్సులలో ప్రవేశము పొందగోరు అభ్యర్థులు నుండి ప్రవేశ దరఖాస్తులు నిర్ణీత ఫారములు మీద తేది 15 జూలై 68 న లేక అంతకుముందుగా చేరునట్లుగా పంపరలెను. అట్లు చేయబడిన నిర్ణీత "దరఖాస్తు ఫారములు" ఆయా కాలేజీల ప్రిన్సిపాల్స్‌నుండి అభ్యర్థనమీద పొందవలెను. వీటిలో అభ్యర్థనలతో, (i) ఆయా ప్రిన్సిపాల్ లేదా వాల్తేరు నందలి ఆంధ్రా యూనివర్శిటీ రిజిస్ట్రారునందు చెల్లింపబడు నట్లు రు. 1/— విలువ గల క్రాస్డ్ ఇండియన్ పోస్టలు ఆర్డరు (తేదీ 1—6—68 తరువాత చేయబడినదై వుండరాదు) (ii) స్వంత అడ్రసు గల సుమారు 0—65 సెంటీమీటరు విలువ గల స్టాంపులు అంటించిన (10" × 4') కవరు జతపర్చి పంపవలెను. వేరు వేరు కోర్సులకు, వేరువేరుగా కవర్లు మరియు పోస్టల్ ఆర్డర్లు పంపుచూ, అభ్యర్థనలో యే కోర్సుయొక్క ఫారములు కావలసియున్నదో స్పష్టముగా తెలుపవలెను. పై రెండు అంశములు జతపర్చి పంపని అభ్యర్థనలు గమనింపబడవు. ఒక్కొక్క కోర్సుకును, అట్టి దరఖాస్తు ఫారములు విడివిడిగా పంపరలెను. ఆయా ప్రిన్సిపాల్స్ యొక్క కాలేజీ ఆఫీసుల్లో రొకము కూడా చెల్లించి, దరఖాస్తు ఫారములు పొందవచ్చును.

1. అర్హత కోర్సులు & లా కోర్సులు ఆంధ్రా యూనివర్శిటీ కాలేజీలు—వాల్తేరునందు బోధింపబడు కోర్సులు:—

1. లా: (i) బి. జి. ఎల్. (బ్యాచులర్ ఆఫ్ జురిస్ లా) లో పార్ట్ టైమ్ సాయంకాల కోర్సు. కాలపరిమితి 2 యేండ్లు. 1968 ఆగస్టు 1వ తేదీ నుండి యీకోర్సు ప్రారంభమగును. తరగతులు సా. 6—00 నుండి 8—30 గంటల వరకు జరుగును.
(ii) బి. ఎల్., (iii) ఎం. ఎల్.

(2) కామర్స్: (i) ఎం.కామ్.(ii) ఎం. బి.ఎ., (మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్)

(3) ఆర్ట్స్: ఎం. ఏ. లా క్రింది సబ్జెక్టులందు:—
i. మేథమేటిక్స్
ii. ఫిలాసఫీ
iii. హిస్టరీ
iv. ఎన్షియంట్ ఇండియన్ హిస్టరీ & ఆర్కియాలజీ
v. పాలిటిక్స్
vi. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్
vii. ఎకనామిక్స్
viii. ఇంగ్లీష్ భాష & లిటరేచర్
ix. సంస్కృతభాష & లిటరేచర్
x. తెలుగుభాష & లిటరేచర్
xi. హిందీభాష & లిటరేచర్
xii. సోషియాలజీ
xiii. సోషియాలజీ
xiv. ఆంత్రోపాలజీ
xv. అప్లయిడ్ ఎకనామిక్స్
xvi. సైకాలజీ

(4) బ్యాచులర్ ఆఫ్ లైబ్రరీ సైన్సు (బి. ఎల్. ఎస్.) గ్రాడ్యుయేట్ అయిన తరువాత ఒక యేడాది కోర్సు. గమనిక: గ్రాడ్యుయేట్లు మాత్రమే యీ (బి. ఎల్. ఎస్.) కోర్సునందు ప్రవేశము పొందుటకు అర్హులు.

(5) పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా—కో ఆపరేషన్ & రూరల్ స్టడీస్.

(6) పోస్ట్‌గ్రాడ్యుయేట్ డిప్లొమా—సంస్కృతము (పార్టు టైమ్)

(7) హిందీలో డిప్లొమా (పార్టు టైమ్)

(8) థియేటర్ ఆర్ట్సు నందు డిప్లొమా (పార్టు టైమ్)

2. ఆంధ్రా యూనివర్శిటీ కాలేజెస్ ఆఫ్ సైన్సు & టెక్నాలజీ, వాల్తేరు నందు బోధింపబడు కోర్సులు:—

I. ఎం. ఎస్‌సి. డిగ్రీ కోర్సులు:
1. అప్లయిడ్ మేథమేటిక్స్
2. ఫిజిక్స్
3. కెమిస్ట్రీ
4. బాటనీ
5. జూ అలజీ
6. జియాలజీ
7. న్యూక్లియర్ ఫిజిక్స్
8. స్టాటిస్టిక్స్
1 నుండి 7 వరకు రెండు ఏండ్ల కోర్సులు.
8 వ అయిటెము మూడు యేండ్ల కోర్సు.
అర్హతలు: బి.ఎస్.సి. డిగ్రీ మొదటి లేక రెండవ తరగతిలో పొందినవారు మాత్రమే ప్రవేశార్హులు.

II. ఎం.ఎస్‌సి. (టెక్ డిగ్రీ కోర్సులు: (మూడు యేండ్ల కోర్సులు)
1. అప్లయిడ్ ఫిజిక్స్
2. జియోఫిజిక్స్
3. సీస్మోలాజీ & ఒషనోగ్రఫీ
4. అప్లయిడ్ జియాలజీ
అర్హతలు: బి.ఎస్.సి. డిగ్రీ మొదటి లేక రెండవ తరగతిలో పొందినవారు మాత్రమే ప్రవేశార్హులు.

III. (1) బి.ఫార్మ్. (నాలుగు యేండ్ల కోర్సు)
రిజర్వేషనులు:
(1) ఈ క్రింది రాష్ట్రముల కన్నింటికి కలిపి నాలుగు సీట్లు కేటాయింపుచేయబడినవి. (1) అస్సాము, (2) పశ్చిమ బెంగాల్, (3) బీహార్, (4) ఒరిస్సా, (5) మైసూర్, (6) జమ్ము & కాశ్మీర్ మరియు యూనియన్ టెర్రిటరీలు.

2. ప్రత్యేకత ఫార్మాక్యూటికల్ సంస్థల నుండి వచ్చు అభ్యర్థులకై బి. ఫార్మా కోర్సులో రెండు సీట్లు రిజర్వు చేయబడినవి. దరఖాస్తుదారులు మెరిట్ పరిగణించి యీ యిన్నిక చేయబడును.

అర్హతలు: ప్రీయూనివర్శిటీ లేక మరి దీనికి సమానముగా గుర్తింపబడిన పరీక్ష యందు శాస్త్రము మరియు ఫిజికల్ సైన్సెస్ అన్నవి కన్నట్లుగా I వ లేక II వ తరగతిలో పరీక్ష ఉత్తీర్ణులయి వుండవలెను.
లేక
మొదటి దఫా పరీక్షకు హాజరైనట్లయితే, గ్రూపు సబ్జెక్టులందు డిస్టింక్షన్‌తో పరీక్ష అయి వుండవలెను.
లేక
హెచ్. ఎస్. ఎస్. ఎల్. సి. (XII తరగతి) మొదటి దఫా పరీక్షలో కాంపోజిట్ మేథమెటిక్స్ మరియు ఫిజికల్ సైన్సెస్‌లందు డిస్టింక్షన్‌తో పరీక్ష కావలెను.
(2) ఎం. ఫార్మా డిగ్రీ కోర్సు (ఒక యేడాది).
అర్హతలు: బి. ఫార్మా గ్రాడ్యుయేట్లకు ఒక యేడాది. ఇతర బి. ఫార్మ్ సబ్జెక్టులలో డిగ్రీలు కూడా పరిగణన బి. ఫార్మ్ గ్రాడ్యుయేట్లకు మాత్రమే ప్రవేశము పరిమితమై యుండును.
iv. అప్లయిడ్ స్టాటిస్టిక్స్‌నందు పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లొమా: (సర్టిఫికేట్— సాయంకాలము తరగతులు)
అర్హతలు: (1) డిగ్రీ స్థాయిలో సైన్సులో రెండు లేక రెండు మరియు ఎకనమిక్స్ లేక ఎం. ఏ. లేక ఎం. ఎస్.సి, లేక ఎం. కామ్, లేక ఏ యితర మాస్టర్స్ డిగ్రీ పరీక్ష యందుగాని లేక మెడిసిన్, ఇంజనీరింగ్, టెక్నాలజీ, ఫార్మసీ లేక అగ్రికల్చర్ వంటి వృత్తి డిగ్రీ పరీక్ష లందుగాని ఉత్తీర్ణులై యుండవలెను.
లేక
2. ఎం. ఎస్. సి. స్టాటిస్టిక్స్ కోర్సు నందు ప్రవేశమునకు అవసరమైన నిర్ణీత అర్హతలకు మారు యేండ్లలో యే ఒక సంవత్సరమునందైనను పొందియుండవలెను.
లేక
3. అకెడెమిక్ కౌన్సిల్ వారిచే గుర్తింపబడిన యే యితర యూనివర్శిటీ నుండి గాని యిందుకు సమానమైన లేక యింతకంటే హెచ్చు అర్హతల పొందియుండవలెను.
ఈ కోర్సు విషయములో, రిసర్చి చేయుచున్న, లేక ఉద్యోగములోనున్న అభ్యర్థుల దరఖాస్తులు వారి డిపార్టుమెంట్ల ద్వారా పంపవలెను.

3. ఆంధ్రా యూనివర్శిటీ కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్ వాల్తేరు, బోధింపబడు కోర్సులు.
1. సివిల్, ఎలెక్ట్రికల్, మెకానికల్ మరియు మెక్. మెట్రాన్ ఇంజనీరింగ్ 5 యేండ్ల ఇంటిగ్రేటెడ్ బి. ఇ. కోర్సు.
2. 5 యేండ్ల ఇంటిగ్రేటెడ్ బి. టెక్ కెమికల్ ఇంజనీరింగ్ కోర్సు.
3. సివిల్, ఎలెక్ట్రికల్ మరియు మెకానికల్ ఇంజనీరింగులో ఎం. ఇ. కోర్సు (రెండు యేండ్లు)
4. ఎం. టెక్. కెమికల్ ఇంజనీరింగ్ కోర్సు (రెండు యేండ్లు).
కొన్ని వర్గముల విద్యార్థులకు బి. టెక్ కెమికల్ ఇంజనీరింగ్ డిగ్రీ కోర్సులందు సీట్లు రిజర్వేషన్ గలదు.
1. ఇతర రాష్ట్రములద్వారా విద్యార్థులకు కేటాయింపబడిన సీట్లు:

రాష్ట్రము పేరు	రిజర్వు చేయబడిన సీట్లు
బీహార్	2
ఒరిస్సా	2
మద్రాస్	1
ఇతర రాష్ట్రములు	1

మొదటి యేడాది బి. టెక్. కెమికల్ ఇంజనీరింగు నందు ప్రవేశమునకు నిర్ణయింపబడిన అర్హతలు:
(i) పార్టు III లో అప్లయిడ్ సబ్జక్టులుగా రెండు మరియు ఫిజికల్ సైన్సులో 1 లేక II తరగతిలో ప్రీయూనివర్శిటీ/హైయ్యర్ సెకండరీ పరీక్ష యందు ఉత్తీర్ణత లేక వానికి సమానమైనదిగా గుర్తింపబడిన పరీక్ష యందు ఉత్తీర్ణత లేక, కనీసము ఫిజికల్ సైన్సు లందు మాత్రం డిస్టింక్షన్‌తో మొదటి పరీక్ష యందే ఉత్తీర్ణత.
ఈ కోర్సు కాలపరిమితి 5 యేండ్లు.
(ii) బి. టెక్. కెమికల్ ఇంజనీరింగ్ డిగ్రీ కోర్సులో పారిశ్రామిక సంస్థలచే స్పాన్సరు చేయబడిన వారికై రెండు సీట్లు కేటాయింపబడినవి. పారిశ్రామిక సంస్థల ద్వారా వారి ప్రతిపాదనలు లేక సిఫార్సులతో దాఖలైన దరఖాస్తుదారు నుండి, మెరిట్ పద్ధతి మీద యిద్దరు అభ్యర్థులను ఎన్నుకొనబడుదురు.
కావలసినంత సంఖ్యలో యే రాష్ట్రము నుండియు అభ్యర్థులు దొరుకని యెడల, ఆ రాష్ట్రమునకై కేటాయింపబడిన సీట్లు యితర ప్రాంతముల వారికి యివ్వబడును.
రిసర్చి పనులు: అన్ని గణిత శాస్త్రములందు రిసర్చి పనులు గలవు. పి. హెచ్. డి. డిగ్రీ పొందు అవకాశములు కూడా గలవు.
పి. హెచ్. డి. కోర్సులకు దరఖాస్తులు సంవత్సరానికి ఆఖరు తేదీ 15 ఆగస్టు 1968. కోరిన వారికి దరఖాస్తు ఫారములు ఉచితముగా పంపబడును.
1. ప్రిన్సిపాల్, ఎ. యు. కాలేజెస్ ఆఫ్ ఆర్ట్స్ కామర్స్ & లా.
2. ప్రిన్సిపాల్, ఎ. యు. కాలేజెస్ ఆఫ్ సైన్స్ & టెక్నాలజీ.
3. ప్రిన్సిపాల్, ఎ. యు. కాలేజెస్ ఆఫ్ ఇంజనీరింగ్.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రకటన

పేర్కొన బడలాయింపు నిమిత్తం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాయొక్కముఖ్యరిజిస్ట్రారు, బాంబే రిజిస్ట్రర్లు 2—8—1968 తుక్రవారము మొదలు 17—8—1968 శనివారం వరకు రెండు రోజులు చేర్చి మూసివేయబడును ఇదువరకు తెలియజేయడమైనది.

ఎన్. రమానందరావు,
బొంబాయి, మేనేజింగ్ డైరెక్టర్
19—6—68 29 జ్యేష్ఠ, 1980(శక)

కావలెను

Post Basic (High) School, తిరువూరు, (కృష్ణా)

1 లెక్కలు, 1 సైన్సు బి. యిడిలు, అర్హతల నేతకుట్టు Craft instructor, Music teacher. Grade II తెలుగు పండిట్, గవర్నమెంటు స్కూల్సు పైపనిచేయుటకు కావలెను దరఖాస్తులు (స్త్రీలు మాత్రము) జూలై 15వ తేదీ లోపల Correspondent గారికి, Copy జిల్లా విద్యాధికారికి పంపుతూ, పెట్టుకొనవలెను. (కరస్పాండెంటు) సై. బుచ్చిరాజు

కావలెను

లంచము మోసపోని కొనుగోళ్ళయితే, త్వరగా విక్రయమగు నిత్యవాడుక ఉత్పత్తులు అమ్మి లక్షకై మా ప్రతినిధులు లేనిచోట అమ్మకపు ప్రతినిధులు కావలెను. స్టాక్సు పెట్టుకొనిపోయు విధిగల అమ్మకము చేయవలెను. రోకడ సెక్యూరిటీ అవసరము. మంచి జీతము & కమిషన్ వస్తుంది. వివరాలకు వ్రాయండి: P. B. నెం. 3101, మద్రాసు-28.

ఒంగోలు మున్సిపాలిటీ, టెండరు నోటీసు

ఈ దిగువ నివ్వబడిన ఎలక్ట్రిక్ బల్బులు నష్టములు చేయుటకు నీలువేసిన టెండర్లు మున్సిపల్ సెక్రటరి వారిచే ది:15.7.68 తేదీన: 4.00 గం॥ వరకు తీసుకొనబడి అదేరోజు సా: 4.30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షమున తెరువబడును. టెండరు డిపాజిట్టు రు: 250 —లు ఒంగోలు మున్సిపల్ ట్రెజరీలో చెల్లించి రసీదు టెండరు వెంట జతపర్చవలెను. టెండరు దారులు తమ టెండరు రేట్లను టెలరు హెడ్‌కాగితముపై పంపవచ్చును. రేట్లు ఫిలిప్స్, జి. యు. సి. క్రాంప్టను తయారు బల్బులకు ప్రత్యేకముగా తెలువవలయును.
సకాలములో వచ్చిన టెండరులలో యే ఒక్క టెండరునుగాని, లేక టెండరు లన్నింటినిగాని, కారణము చూపకుండగనే త్రోసివుచ్చుటకు కార్యనిర్వాహక వర్గము వారు అధికారము కల్గియున్నారు.
(1) స్ట్రీట్ లైటు 40 వాట్ల యిత్తడి డిస్క కలిగిన 230 నుండి 250 వోల్టేజి కల విద్యుద్దీపములు O.M.C. మార్కు వేసి యుండవలెను. 2000 నెంబర్లు
(2) 2 అడుగుల 20 వాట్ల యిత్తడి కేప్‌టు గలిగి O.M.C. మార్కింగుతోనూ ట్యూబులు బల్బులు 200 నంబర్లు
(3) 4 అడుగుల 40 వాట్ల ట్యూబులు బల్బులు O.M.C. మార్కువేసి యుండవలెను. 100 నెంబర్లు
(సం.) యస్. వి. సుబ్బారావు,
ఒంగోలు, తే:26.6.68. సెక్రటరీ.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

చిట టెండరు నోటీసు

ఈ దిగువ సంతకమునేసిన శ్రీ ఏలూరు పిల్లా అటవీ శాఖాధికారి వారిచే ఈ దిగువ సుదపరించిన పనులకు నీలువేసిన టెండర్లు 3—7—68 తేదీ సాయంత్రము 4 గంటల వరకు కోరబడుచున్నవి. అట్లు స్వీకరింపబడిన టెండర్లు అదేరోజు సాయంత్రం గం॥ 4—30 లకు హాజరయిన టెండరుదార్ల సమక్షమున గాని లేదా వారి అనుమతి పొందిన ఏజంట్ల సమక్షమునగాని తెరువబడును.
పనిపేరు: 1. పోలవరం తాలూకాలోని కన్నాపురం రేంజి ఆఫీసు క్వార్టరు నిర్మాణం. సుమారు ఎస్టిమేటు సొమ్ము రు. 18,000
2. పోలవరం తాలూకాలోని జంగారెడ్డి గూడెం పారెస్టు కాంపిలో మరమత్తు చేయుట. సుమారు ఎస్టిమేటు సొమ్ము రు. 14,000.
2. పనులు రద్దుచేయవలసినకాలము: ఒక నెలలో పూర్తి కావలయును. యీ గడువును పొడిగించు అధికారము జిల్లా అటవీ శాఖాధికారికి గలదు.
3. కంట్రాక్టు ఫారము:—తే 2—గమనిక.—
1. టెండరు డాక్యుమెంట్లు 3-7 68 తేదీ వరకు ఆఫీసు పనివేళలు కాలములో జిల్లా ఫారెస్టు ఆఫీసరువారి ఆఫీసు, ఏలూరు నుండి పొందగలరు. టెండరు డాక్యుమెంట్లు కావలసిన టెండరుదార్లు ఏలూరు, జిల్లా ఫారెస్టు ఆఫీసు హెడ్ సుమాస్టాగార్ల దరఖాస్తు ద్వారాలుచేసి డాక్యుమెంటు 1 కి రు 5-15 చెల్లించి (అమ్మకం పన్నుతోసహా) పొందవచ్చును. అట్లు చెల్లించిన టెండరు డాక్యుమెంట్లునైన ఎట్టి పరిస్థితులలోనూ వాపసు యివ్వబడదు. టెండర్లు తీసుకొనబడు తేదీని, అనగా 3 7-68 తేదీన ఏ విధమైన టెండర్లు, డాక్యుమెంట్లు అమ్మబడవు.
2. టెండరుదార్లు శ్రీ జిల్లా ఫారెస్టు ఆఫీసు వారిచే నష్టములు చేయబడిన నియమిత టెండరు ఫారములపైననే తమ టెండర్లను "టెండర్" అని గుర్తింపబడిన సీలు వేసిన కవరులో దాఖలు చేయవలయును.
3. టెండరుదార్లు సీలుయిన్న టెండరు నోటీసులలో చెప్పబడిన నీరిగా పై చెప్పబడిన పనులకు జరుగునా రు. 900 మరియు రు. 700 ధరావతుకట్టి అట్టి పనులనాను సమ టెండరులు జతపర్చవలయును.
4. పై సుదపరించిన 2, 3 క్లాజుల ప్రకారము లేని టెండర్లు నిరాకరింపబడును.
5. చేయవలసిన పని వివరములు మొదలైన విషయములు శ్రీ జిల్లా ఫారెస్టునందు పనిచేయు దినములలో తెలిసికొనవచ్చును.
6. శ్రీజిల్లా ఫారెస్టు ఆఫీసరు వారికి ఏ ఒక్క టెండరునాగని, లేక అన్ని టెండర్లు గాని విడివిడైన కారణము తెలియపర్చకుండ గనే రద్దుచేయు అధికారము కలదు.
(సం) డి. పి. చౌదరి,
జిల్లా ఫారెస్టు ఆఫీసరు,
ఏలూరు డివిజను, ఏలూరు.

వేలము అమ్మకము

భారీ ఎత్తున ఫెర్రస్ & నాన్ ఫెర్రస్ రోలింగ్ మిల్స్, ఇండస్ట్రియల్, మెల్టింగ్ మరియు నిర్మాణపని యన్ పనికిరాని తుక్కు, రైలు కమ్మీలు మరియు పనికిరానివని త్రోసివేయబడినవోలింగ్ స్టాకు, 45 టాలను డ్రమ్ములు వగైరాలు జనరల్ స్టోర్స్ డిపో, పెరంబూరునందు కంట్రోలర్ ఆఫ్ స్టోర్సు, దక్షిణ రైల్వే వారి అనుమతి మీద మద్రాస్, మద్రాస్—1 వారిచే వేలములో విక్రయింపబడును.

2 వేలల ట్రయినింగ్

P. U. C. H. S. C. S. S. L. O & Matric Passed or failed కు టెలిగ్రఫీ స్కిల్లులగును, టెలిఫోన్ ఆపరేటర్లు గాను, వైర్‌లెస్ ఆపరేటర్లు ఉద్యోగములట్రయినింగుకు 1 రూ. ఎం.ఓ. ఫీజు ప్రాస్పెక్టసు పంపబడును. ప్రిన్సిపల్, B. T & T. T. College Brodipet, Guntur-2. (Govts Regd)

ఎలెక్ట్రికల్ గైడ్ రు. 8.

మోటారు మాన్యుయల్ మెకానికల్ భాగము రు. 8, ఎలక్ట్రికల్ భాగము రు. 8, స్టీం ఇంజన్ డ్రైవింగ్ రూ. 6, ఆయిల్ ఇంజన్ డ్రైవింగ్ రు. 6, మెకానిక్స్ గైడ్ రు. 6. అన్నియు తెలుగు పుస్తకములు. కోట కృష్ణమూర్తి, చింతగుంటపాలెం, నందిగామ పోస్టు (కృష్ణా జిల్లా)

ఇంకొల్లు గ్రామ పంచాయితీ టెండరు నోటీసు

బాపట్ల, తాలూకా ఇంకొల్లు పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే ఈ దిగువ సుదపరించిన పనులకుగాను ది 2—7—68 సాయంత్రము 4 గంటల వరకు నీలువేసిన టెండర్లు తీసికొనబడును. అదేరోజు సాయంత్రము 4—15 గంటలకు అప్పటికి హాజరయిన టెండరుదార్ల యెదుట తెరువబడును. ఏ కారణము తెలుపకయే ఏ టెండరుదారునైనను నిరాకరించు అధికారము ఈ క్రింది సంతకము చేసినవారికి కలదు. యితర వివరములు ఆఫీసు పనిచేయు వేళలందు తెలిసికొనవచ్చును.
(1) నాగుల చెరువు త్రవ్వుట.
ఎస్టిమేటు మొత్తం: రు.2600—00
చెల్లించవలసిడిపాజిట్టు రు.130—00
(2) పోలేరమ్మగుడి యెదుటనుజజారు దక్షిణపు వైపు ప్రక్కాడ్రైన్ కట్టుట
ఎస్టిమేటు మొత్తం: రు. 4000—00
చెల్లించవలసినడిపాజిట్టు రు. 200—00
(3) పనంతోటలో బస్సుస్టాండుపద్ద 3 అడుగుల ఆర్. సి. సి. పైపు కల్వర్టు కట్టుట.
ఎస్టిమేటు మొత్తం: రు. 1600—00
చెల్లించవలసిన డిపాజిట్టు రు. 80—00
(సం) ఎ. సముద్రాలు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
గ్రామపంచాయితీ, ఇంకొల్లు.

టెండరు నోటీసు

ఈ దిగువ సుదపరించబడిన గుంటూరు రామచంద్రపురం అగ్రహారములో వేంచేసియున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానం ఆవరణములో కట్టుదమునకు తగిన వ్యక్తులవద్దనుంచి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. 10—7—1968 తేదీ సాయంత్రము గం. 4—00ల లోగా శ్రీ స్వామివారి దేవస్థానము ఆఫీసులో అందచేయవలయును. సమోదు కాబడిన టెండరుదారు వెంటనే పని ప్రారంభించుటకు సిద్ధముగా నుండవలయును.
"శ్రీ స్వామివారి ఆలయములో ముఖ మంటపమునకు నూతనముగా నిర్మింపబడిన మంటపమునకు మధ్య భాగస్తులలో ఆర్. సి. స్లాబు వేసి కట్టుట.
ఎస్టిమేటు మొత్తము రు.7400—00.
సదరు టెండరుదారు రు. 350/—లు ధరావతు ది 5—7—1968 నాటికి శ్రీ స్వామివారి ఆఫీసులో జమకట్టించి రశీదు జతపరచి టెండరు కట్టవలయును. రశీదు లేని టెండర్లు అంగీకరించబడవు. వివరములకు దేవస్థానము ఆఫీసులో తెలుసుకొనవచ్చును.
(సం) కొమాండూరి వెంకట లక్ష్మీనరసింహం
ఆనంతనారాయణ దీక్షితులు,
వంశపారంపర్య సేవేజింగు చర్యకర్త,
గుంటూరు, 2C—6—68.

జవహర్ లాల్ ఇన్‌స్టిట్యూట్ ఫ్ పోస్టుగ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ & రిసర్చి, పాండిచ్చేరి 3

ఈ క్రింద తెలుపబడిన పోస్టు గ్రాడ్యుయేటు కోర్సులకు ప్రవేశపు దరఖాస్తులు బందుకొనుట ఆఖరు తేదీ పొడిగింపు:
మాస్టర్ ఆఫ్ సైన్సు డిగ్రీ: (బాస్ మెడికల్ సైన్సు గ్రాడ్యుయేట్లకు)—(హెల్త్ లా మెడిసిన్ యందు)—ఎం. ఎస్ సి.
బ్రాంచి I ... అనాటమీ.
బ్రాంచి II ... ఫిజియాలజీ.
బ్రాంచి III ... బయోకెమిస్ట్రీ.
బ్రాంచి IV ... ఫార్మకాలజీ.
బ్రాంచి V ... పెథాలజీ & బాక్టీరియాలజీ.
కడపటి తేదీ 1968 జూలై 6వ తేదీ సా. 5 గంటల వరకు పొడిగింపబడింది. అంత వరకు పై కోర్సులకు సైన్సు పట్టభద్రులు నుండి సక్రమముగా భర్తీ చేసిన దరఖాస్తులు అందుకొనబడును. దరఖాస్తు ఫారములు మరియు ప్రాస్పెక్టస్ కాపీలకు రు. 1—50 రొకముగా లేక మనియార్డరుగా మాత్రము చెల్లించి, ప్రిన్సిపాల్‌గారి ఆఫీసు నుండి పొందవచ్చును.
డి. జే. రెడ్డి,
ప్రిన్సిపాల్.

గ్రామాలలో భారీగ గృహ నిర్మాణాలు

ప్రణాళికా సంఘానికి, అభివృద్ధి మండలికి ఆంధ్రప్రదేశ్ విజ్ఞప్తి: ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, జూన్ 29

గ్రామీణ గృహనిర్మాణ పథకాన్ని 'పెద్దఎత్తున' చేపట్టడం అవసరమని, ప్రణాళికా సంఘానికి, జాతీయాభివృద్ధి మండలికి ఆంధ్రప్రదేశ్, మరికొన్ని యితర రాష్ట్రాలు విజ్ఞప్తి చేస్తున్నవని, ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి నేడిక్కడి చెప్పారు.

సాంఘిక సంక్షేమ బోర్డు సమావేశాన్ని ఇక్కడ తెలుస్తున్నది. ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు శాసన సభ ముందు ఈ నివేదిక ప్రతులను ఉంచారు.

మౌలాలీ ఫ్యాక్టరీ వద్ద కార్మికుల సమ్మె జరగకపోతే ఈ ఫ్యాక్టరీ నిర్వహణ ఫలితాలు సరితంగా వుండేవని ఈ నివేదిక తెలిపింది.

—:o:—

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి

రాజధానినుంచి మళ్లీ ప్రయాణం

భోపాల్, జూన్ 27 : మూడు వారాల అనంతరం సంగళవారం రాత్రి రాష్ట్ర రాజధానికి వచ్చిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ గోవిందనారాయణ్‌సింగ్ "కొద్ది రోజుల విశ్రాంతి" కోసం ఈ మధ్యాహ్నం ఇక్కడ నుంచి బయలుదేరి వెళ్లారు.

శ్రీ సింగ్ జూలై 1వ తేదీన రాజధానికి తిరిగిరావచ్చునని ఆయన వ్యక్తిగత సిబ్బంది తెల్పారు. అయితే ఆయన ఎక్కడికి వెళ్లింది వారు చెప్పలేదు.

రక్తపు పోటుతో బాధపడుతున్న శ్రీ సింగ్ ఈ వారారంభంలో వైద్య పరీక్ష నిమిత్తము ఢిల్లీ వెళ్లారు.

శ్రీ సింగ్ గత రాత్రి గవర్నరు శ్రీ కె.సి. రెడ్డిని కలుసుకున్నారు.

జనసంఘం జూలై 1వ తేదీన ఎస్.వి.డి. మంత్రివర్గంలో చేరగలదని ముఖ్యమంత్రి నిన్న ప్రకటించి ఉన్నా, ఆ విషయమై పరస్పర విరుద్ధమైన వార్తలు వస్తున్నాయి.

చిన్న రేవుల అభివృద్ధికి కేటాయింపులు పెంచాలి

మైసూరులో జరిగిన అఖిల భారత చిన్న రేవుల అభివృద్ధి మహాసభ తీర్మాన

మైసూరు, జూన్ 27—నాలుగవ పంచవర్ష ప్రణాళిక ముసాయిదాలో చిన్న రేవుల అభివృద్ధికి కేటాయించిన రు. తెవ్వర కోట్ల కంటే హెచ్చు మొత్తాన్ని కేటాయించాలని చిన్న ఓడరేవుల అఖిలభారత చిన్న రేవుల అభివృద్ధి మహాసభ సిఫార్సు చేసింది.

నాలుగవ ప్రణాళిక కాలంలో చిన్న రేవుల అభివృద్ధికి స్థూలంగా ఒక పంథా సూచిస్తూ, దేశంలో నౌకా రవాణాకుగల ప్రాముఖ్యాన్ని సమావేశం గుర్తించి చెప్పింది.

చిన్న రేవులకు అవసరమైన నౌకలను, రక్షితతీర సాధన సంపత్తిని పటిష్ఠం జేసేందుకు ఒక సంస్థాన్ని నియమించాలని సమావేశం నిర్ణయించింది.

నౌకలను ప్రామాణీకరించేందుకు గల అవకాశాన్ని, కొత్తవాటి నిర్మాణావశ్యకతను, దేశంలోని పాత నిర్మాణాన్ని ప్రోత్సహించే విధానాన్ని కూడా ఈ సంఘం పరిశీలిస్తుంది.

పరక్కాబరాజు, పాండియా రేవుల నిర్మాణం వల్ల తూర్పు ప్రాంతం అత్యంత ప్రయోజనమైనది అవుతుందని కాబట్టి, ఒక ఇంజినీయర్ అధికారి ఆధిపత్యం క్రింద ఆ ప్రాంతంలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని సమావేశం సూచించింది.

దేశంలో నదీ రవాణా అభివృద్ధి విషయాన్ని పరిశీలనకు ప్రత్యేక సంస్థలను ఏర్పాటు చేయవలసిందని సమావేశం రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది. పశ్చిమ బెంగాల్, అస్సాం రాష్ట్రాలలో తప్ప మిగతా అన్ని రాష్ట్రాలలోనూ నదీ రవాణా వ్యవహారాలను ఆయా రాష్ట్రాల నీటి పారుదల శాఖల లేదా రేవు అధికారుల చూస్తున్న విషయం సంఘం గమనించింది.

—:o:—

అసాం రాష్ట్రంలో 13 మంది మునక

షిల్లాంగ్, జూన్ 27— అస్సాంలోయల్ వచ్చిన వరదల మూలంగా 13 మంది మునిపోయారనీ, మరి కొంతమంది ఆచూకీ తెలియ డంలేదనీ నేడు ఇక్కడ అధికారులకు అందిన వార్తలు తెలుపుతున్నాయి.

భీమవరం మున్సిపల్ ఎన్నికలు

ఎత్తాలెంగా పోలింగ్ పూర్తి

("ఆంధ్రపత్రిక" ప్రత్యేక ప్రతినిధి)

భీమవరం, జూన్ 27 : ఇక్కడ జరుగుతున్న పురపాలకసంఘం ఎన్నికల పోలింగ్ ఈ సాయంత్రం ప్రశాంతంగా పూర్తయింది. ఎట్టి సంఘటనలు జరగలేదు.

వైశ్యులకు పదవికి పోటీ పడుతున్నారన్న కల్గురు అభ్యర్థులలో ఇటువంటి సరసింహరావు ఎన్నిక కావడం తథ్యం అని, ప్రస్తుత వైశ్యులకు గన్నెబత్తుల వెంకటస్వామినాయుడు జంపని జానకిరామరాజు ఎన్నిక కావచ్చునని ప్రస్తుత ఉపాధ్యక్షుడు శ్రీమన్నారాయణ తీవ్ర పోటీలో ఉన్నారని చెప్పబడుతోంది.

6గురు అభ్యర్థులు అనగా 6వ వార్డులో కొండాడ విశ్వనాథరావు, 7వ వార్డులో సాలూరి రామమూర్తి, 12వ వార్డులో బర్జ అప్పారావు, 14వ వార్డులో సుంకర శ్రీరామమూర్తి 23వ వార్డులో వేంద్ర నరసింహం తప్పక గెలుస్తారని చెప్పబడుతోంది. 11వ వార్డులో మింత శ్రీరామమూర్తి, 13వ వార్డులో సుంకర వీరాస్వామి, 15వ వార్డులో జేనాథుని సత్యనారాయణ 16వ వార్డులో నాలు అప్పారావు 20వ వార్డులో దారపు మధుసూదనరావు గెలవడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయని చెప్పబడుతోంది.

1, 2, 9, 10, 19, 21, 22 వార్డులలో పోటీ చాలా తీవ్రంగా ఉందని అంటున్నారు. రేపు ఉదయం గం. 9 -15 నిముషాలకు లెక్కింపు మొదలు పెడతారు.

—:o:—

అణ్వస్త్రరహిత దేశాల సభకు భారత్ హాజరు

న్యూఢిల్లీ, జూన్ 27—అణ్వస్త్రరాజ్యసమితి ఆధ్వర్యాన జరగ్గల 28 వ తేదీన జనీవాలో జరగనున్న అణ్వస్త్ర రహిత దేశాల సమావేశానికు భారత్ హాజరు కాగలదని అధికార ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పారు.

ప్రభుత్వానికి సమితి ప్రధాన కార్యదర్శి నుంచి ఈ సమావేశ విషయమై సర్క్యులరు అందినదని ఆయన తెలిపారు.

1966 నవంబర్‌లో పాకిస్తాన్ చొరవ కారణంగా సమితి సర్వసభ్య స

పంజాబ్‌లో ఫ్రంట్ ప్రభుత్వం ఏర్పడనం

ఐక్యసంఘాలు నాయకుల వివరణ

చండిగఢ్, జూన్ 27 : పంజాబ్‌లో సుస్థిర ప్రభుత్వం ఏర్పాటు సాధ్యం కాదు గనుక ఐక్యసంఘాలు మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయబోదని, శ్రీ సత్యపాల్‌దాంగ్ (కమ్యూ) శ్రీ కృష్ణలాల్ (జనసంఘం), శ్రీ బల్వంత్ సింగ్ (సంత్ ఆలీ) ప్రకటించారు.

ప్రస్తుత శాసనసభా పరిస్థితిని బట్టి రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వ స్థాపన అసాధ్యమని టీచర్ అదుపదం నిస్సంశయంగా బుబుబాధుకరవిందని వారు అన్నారు. రాష్ట్ర పతి పాలన విధించి, మధ్యంతర ఎన్నికలు జరపడం ఒక్కటే సత్యాన్నాయమని వారు తెలిపారు.

చత్రికావలిఫరుల సమావేశంలో ప్రసంగిస్తూ, ప్రజలకు ఒక ప్రభుత్వాన్ని అందగట్టడానికి బదులుగా ప్రభుత్వాన్ని ప్రతిభు టించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. శ్రీ గిల్‌ను పార్టీలో చేర్చుకొనాలని నిర్ణయించుకుంటే భారీ పరిహారం చెల్లించవలసి వస్తుందని వారు కాంగ్రెసును హెచ్చరించారు. (యు.ఎన్.ఐ.)

—:o:—

నేపాల్‌కు భారత్ వారు 5.4 కోట్ల అదనపు సహాయం

భాట్మాండూ, జూన్ 27 : భారత్ నేపాల్‌కు అదనంగా 5 కోట్ల 40 లక్షల రూపాయల సహాయం మంజూరు చేసింది. 1969 మార్చి 31వ తేదీలోగా ఖర్చుపెట్టవలసి ఉన్న ఈ మొత్తం నేపాల్‌లో వ్యవసాయం, విద్య, పారిశ్రామికాభివృద్ధి ప్రాజెక్టులకు వినియోగించబడుతుంది.

నేపాల్‌గంజ్, ధరన్‌లలో భారత్ రెండు పారిశ్రామిక వాడలను నిర్మించవచ్చు. పాటన్‌లో భారత్‌చే పారిశ్రామికవాడ నిర్మాణం ఈవరకే పూర్తయింది.

కొత్త ప్రాజెక్టుల నిర్మాణ స్థలాలు ఈవరకే ఎన్నికచేయబడినాయి.

త్రిభువన్ విద్యాలయంలో నీటి సప్లయి ఏర్పాట్లు చేయడంతోబాటు, కొన్ని బ్లాకులు, సిబ్బంది నివాసాల నిర్మాణానికూడా భారత్ సమ్మతించింది.

13 బాంబులు స్వాధీనం కలకత్తా శివార్లలో

కలకత్తా, జూన్ 27 : కలకత్తా తూర్పు శివార్లలోని ఒక ఇంటిపై పోలీసులు ఈ సాయంత్రం దాడిచేయగా 13 బాంబులు పట్టుబడ్డాయి.

ఈ సందర్భంలో అయిదుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టుచేశారు.

న్యూఢిల్లీ, జూన్ 27 : ఈ సంవత్సరం సమృద్ధియైన గోధుమ పంట పండేనందుకు గుర్తుగా జూలై నెల మధ్యలో ఒక ప్రత్యేక తపాలాబిళ్ల జారీ చేయబడుతుంది.

జారీచేయబడే 20 పైసల ఈ ప్రత్యేక తపాలాబిళ్లపై 'గోదుమ పంటలో విప్లవం' అని వ్రాయబడి ఉంటుంది.

షాపుల చట్టం సవరణ బిల్లు

జులైమొదటితేదీనఅధికారికబిల్లుప్రతిపాదన: వాపిలాల ప్రవేశపెట్టిన బిల్లు వాయిదా

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 28: రాష్ట్రంలో దుకాణాలు, సంస్థలు తప్పకుండా ఆదివారం మూసి వేయాలన్న నిర్బంధం తొలగించి ఆదివారంనాడుగాని, మరేదయినా రోజునగాని మూసివేయాలని ఆంధ్రప్రదేశ్ దుకాణ చట్టానికి నేడు రాష్ట్రశాసన సభలో శ్రీ వాపిలాల గోపాలకృష్ణయ్య (ఇం)తెచ్చినసవరణ బిల్లు పరిశీలన జూలై మొదటి తేదీ వరకు వాయిదా పడింది.

కార్మిక శాఖ మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ స్థానే మేరకు అధికార సవరణ బిల్లు తాము జూలై మొదటి తేదీన ప్రవేశ పెట్టనున్నామని ప్రకటించిన ప్రతిపాదనతో శ్రీ వాపిలాల తన బిల్లును ప్రతిపాదిస్తూ పేర్కొన్నారు. అన్ని తరగతుల ఉద్యోగులకు ఆదివారం మాత్రమే సెలవు దినం అయినందున ఆదివారం దుకాణాలు, సంస్థలు మూసి వుండడంతో వారు వారపు అవసరాలను కొనుగోలు చేసుకొనలేక పోతున్నారన్నారు.

ముఖ్యంగా నైర్మ్య విషయాలలో మందులు, అంత్యక్రియల సామగ్రి కూడా లభించకుండా పోయే పరిస్థితి విచారకరమని అన్నారు. ఈ కారణాలవల్లనే తమ సవరణ బిల్లును సభ ఆమోదించడం సమంజసమని ఆయన వాదించారు.

ఈ వాదనను బలపరుస్తూ శ్రీయుతులు కటారు మునుస్వామి (డి. ఎఫ్.) తాపి పాటి మహానంద (డి. ఎస్.), శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ (పి. డి. పి.), శ్రీమతి గాడ్‌ఫ్రే (నామినేటెడ్,) పి. వి. కె. రావు (ఇం) ప్రభృతులు ప్రసంగించారు.

ఈ అభిప్రాయాలతో ఏకీభవిస్తూ సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో నివసించే మిలటరీ ప్రజలు యీ యిబ్బందిని ఎదుర్కొనకుండా ఆ ప్రాంతంలో దుకాణాలు, సంస్థలు చట్టం వర్తించకుండా చేయడం జరిగిందని శ్రీ కె. ఎస్. నారాయణ (కాం) అన్నారు. ఇదే విధంగా నిగిలిన ముఖ్యమైన ప్రాంతాలలో కూడా చేయ వచ్చునన్నారు.

ఏదైనా ఒక రోజునే రాష్ట్రంలోని అన్ని దుకాణాలు మూసి చేయరాదని తాము కొందరం లోగడ విజ్ఞప్తి కూడా చేసి ఉన్నామని డాక్టర్. టి. వి. యస్. చలపతిరావు అన్నారు.

గ్రామాలలో దుకాణాలు, సంస్థలకు యీ చట్టం వర్తించకుండా చేస్తే గ్రామాణ ప్రజల అవసరాలకు యిబ్బంది ఉండదని శ్రీ మాలె వెంకట నారాయణ (కాం) అన్నారు.

వారంలో ఏదో ఒక రోజున మూసివేయాలన్న నిబంధనయే యీ చట్టం ముసాయిదాలో ఉండాలని, అయితే పరిశీలక సంఘం స్థితియిలో ఆదివారం మాత్రమే సెలవు దినంగా ఒక నిర్బంధం తెచ్చారని, ఈ ఫలితంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇక్కట్లు ప్రభుత్వ దృష్టికి వచ్చినవని, అందువల్ల తాము తదనుగుణంగా జూలై మొదటి తేదీన బిల్లు రాబోతున్నామని మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ జవాబిచ్చారు.

—:o:—

పేదలకు బంజరు భూముల పంపిణీ

అసెంబ్లీలో పలువురు ప్రతిపక్ష సభ్యుల విమర్శ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 28 : పేదలకు పేదిలేగా ప్రభుత్వం బంజరు భూములను పంచి పెట్టాలన్న అనధికార తీర్మానంపై ఇవ్వేళ శాసన సభ చర్చను కొనసాగించినప్పుడు బంజరు భూముల పంపకంలో ప్రభుత్వం చేస్తున్న కాలహరణాన్ని పలువురు సభ్యులు విమర్శించారు.

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అధ్యక్ష స్థానం ఉన్నారు.

శ్రీ అన్నదాత మాధవరావు (జనసంఘం) బంజరు భూముల పట్టాలు పేదవాళ్లకు చేరటం లేదనీ, పట్టాలు ఇవ్వటానికి ప్రత్యేక సిబ్బందిని వేయాలని కోరారు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ (రిపబ్లికన్) పేదవాళ్లకు భూములు అందటం లేదనీ, భాగ్యవంతులు పేదల పేరిట లాభం పొందుతున్నారనీ విమర్శించారు.

శ్రీ కటారి మునుస్వామి (డి. ఎఫ్) అనాదీనం భూముల సుంభంగా స్వాధీనం చెయ్యాలనీ, కాళహస్తి తాలూకాలో సూర్యారావు పట్టాలు అనేవి పేదల నుండి పోకుండా కాపాడాలనీ కోరారు.

శ్రీ టి. సి. రాజన్ (డి. ఎఫ్) పట్టా లివ్వని భూముల జాబితాలు పేదలకు అందుబాటులో ఉంచాలనీ, ఉన్న భూములు ముందు పూళ్లో పేదలకు ఇవ్వాలనీ సూచించారు.

శ్రీ తాపిపాటి మహానంద (డి. ఎఫ్) పొగాలాయకీ భూమిని చేసుకొనేవారు అనుభవించటానికి అనేక ప్రతిబంధకాలు వస్తున్నాయనీ, పరిపాలనలో జాప్యాలు లేకుండా చేయాలన్నారు.

శ్రీ జి. శివయ్య (పి. క) ప్రభుత్వం పేదలకు ఇస్తున్నామనటం రాజకీయ ఎత్తుగడా అని తెలిపారు.

శ్రీ పి. వి. కె. రావు (ఇండి) ప్రభుత్వ సిబ్బంది భాగ్యవంతులకే తోడ్పడుతోందనీ, పేదలకు భూములు సక్రమంగా అందాలని కోరారు.

శ్రీ ఎం. వరాంకుశం (డి. ఎఫ్.) పేదలకు భూములు తృప్తికరంగా పంచాలని కోరారు.

శ్రీ రాజమల్లు (అతివాద కమ్యూనిస్టు) భద్రాచలం ప్రాంతంలో చాలా కాలంగా చేస్తున్న రైతులను భూముల నుంచి తప్పించటం అన్యాయం అన్నారు.

శ్రీ కె. బుచ్చిరాయుడు (ఎస్. ఎస్. పి) పేదలకు భూములివ్వాలన్నారు. ఇందులో జరుగుతున్న ఆలస్యం విపరీతంగా ఉందోందన్నారు.

శ్రీ జంగారెడ్డి (జనసంఘం) పట్టాలిచ్చే ముందు పేతకు వదలిన భూములను స్పష్టంగా ప్రకటించాలనీ, ఒక్కొక్కరు రెండు కీర్లతో సేసుకున్న భూములను రద్దు చేయాలన్నారు.

శ్రీ పి. కె. వెంకటరెడ్డి (కాంగ్రెసు) పేదవి పికారులు పూరికే పనివున్నవాటిని సంతాలన్నారు.

శ్రీ డి. సదానందం (డి. ఎఫ్) జర్మ, ఉదయగిరి తాలూకాల్లో బంజరు భూములనుగూర్చి ధరభాస్తులు ఉండగా ఇంకా పంచలేదన్నారు.

అంతటితో సభ రేపు ఉదయం 8.30 గంటలకు వాయిదా పడింది.

భారత్ సేవక్ సమాజ్ ద్వారా అభివృద్ధి కృషి

శ్రీ మూర్తిరాజు హితవు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 28 : "భారత సేవక సమాజం ద్వారా మన రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిపాలి. అవిశ్రాంతులు, త్యాగబుద్ధిగల వారిని ఇందులోకి తేవాలి. ఈ కార్యకర్తలు నీతి, నిజాయితీ పరులని ముందు చేసుకొనే సమయం ఆసన్నమైనది." అని ఆంధ్రప్రదేశ్ భారత్ సేవక్ సమాజ అధ్యక్షులు శ్రీ వింజమూరి సీతారామచంద్రప్రసాదమూర్తి రాజు నిన్న రాష్ట్ర కార్యకర్తల సమావేశానికి అధ్యక్షత వహిస్తూ ఉద్బోధించారు.

శ్రీ మూర్తి రాజు ఇంకా ఇలా అన్నారు : "ఏవి నేడుపని నన్ను సంస్థ బలంగా వుండాలి. ప్రతిజిల్లాలోనూ అందు నివిత్తం కనీసం 5 వేల మంది సభ్యులనయినా చేర్పించి దీని ప్రజా ఉద్యమంగా చేయాలి. నిర్మాణ సేవా శాఖ విభజనులు సమకూరటం విచారకరం. కాంట్రాక్టు పనుల మధ్యవర్తి తగాదా వ్యాపారాన్ని అరికట్టానికి కార్యకర్తలు దీక్ష వహించి నిర్మాణ కార్యక్రమాన్ని దక్షతతో నిర్వహించాలి. లోక కార్యక్షేత్రాలు, పట్టణ ప్రాంతాలు క్షేత్రాలు, విద్యార్థి శిబిరాలు బాగా ప్రయోజనకరంగా వృద్ధి చేయాలి. రాష్ట్రంలో, పాలనాలు, భవనాలు, చెరువులు, రాలువల నిర్మాణ పనుల్లోనూ బాగా అవినీతి జరుగుతున్నట్లు మంచిలేదు. ఇవి బాగా పర్యవేక్షణ చేయాలి. ఈ సంస్థతో రాజకీయ రాజకీయ నిలబడకుండా ప్రభుత్వ నిధులతో ఆధారపడుట మంచిదే కాదు. 1952 లో స్థాపించబడి 16 సంవత్సరాలు ఈ సంస్థ మహత్తర సేవ చేసింది. దీన్ని ఇలోధికమయిన సేవా సంస్థగా రూపొందించాలి."

శ్రీ అయిదమూల్ జేవ్ నిజాన్ని ప్రజా ఉద్యమంగా భారత సేవక్ సమాజాన్ని రూపొందిస్తామని కోరారు. శ్రీ అన్నా సాహెబ్ యువజనులు ఈ ఉద్యమంలో చిత్తశుద్ధితో పని చేయాలన్నారు.

లిఫ్టు ఇరిగేషన్ పథకాలపై అశ్రద్ధ

శాసనసభలో సభ్యుల ఆందోళన: తలపెట్టిన పథకాలను పూర్తిచేయటానికిమంత్రిహామీ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 28 : లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకింద చేపట్టదలచిన కొన్ని పథకాలను పూర్తిచేయటంలో ప్రభుత్వం చూపిస్తున్న ఉదాసీనతపట్ల శాసనసభలో నేడు సభ్యులు ఆందోళన వెలిబుచ్చారు.

1966—67 సంవత్సరంలో లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద ప్రభుత్వం 130681 ఎకరాల ఆయకట్టును అభివృద్ధి చేయటానికి నిర్ణయించగా, 72 లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల క్రింద కేవలం 58424 ఎకరాల ఆయకట్టు మాత్రమే అభివృద్ధి చేసినట్లు, సభ్యులు ఆరోపించారు.

లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద అభివృద్ధి చేయదలచిన ఆయకట్టు అభివృద్ధికై ప్రభుత్వం త్వరలో సకలచర్యలు తీసుకుంటుందని నీటి పారుదలశాఖ మంత్రి శ్రీ శీలం సిద్ధారెడ్డి హామీ యిచ్చారు.

తిరుపెంబరు చివరివరకు 86 లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలక్రింద 2.47 కోట్ల రూపాయలు ఖర్చుఅయినట్లు, ఆయన చెప్పారు. 72 పథకాలు పూర్తిఅయినట్లు, మిగిలినవి త్వరలో పూర్తికానున్నట్లు, ఆయన తెలిపారు.

చిత్తూరుజిల్లాలో యింతవరకు ఒక్క లిఫ్ట్ ఇరిగేషన్ పథకం అయినా ఎందుకు చేపట్టలేదని మితవాద కమ్యూనిస్టుతో సభ్యుడు శ్రీ జి. శివయ్య, పి. డి. పి. సభ్యుడు శ్రీ డి. వెంకటేశం ప్రశ్నించారు. చిత్తూరుజిల్లాలో తప్ప మిగిలిన అన్నిజిల్లాల్లోను పథకాలు చేపట్టినట్లు వారు అన్నారు.

నీటిపారుదల సంవత్సరంలో 200 రోజులు పట్టేలోగా యీ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు చేపట్టటం జరుగుతుందని నీటిపారుదలశాఖా మంత్రి తెలిపారు.

చిత్తూరుజిల్లాలో బాహుదా ప్రాజెక్టు నిర్మాణానికి 1968 మార్చి చివరివరకు 8.12 లక్షల రూపాయలు ఖర్చుచేసినట్లు శ్రీ జి. శివయ్య, శ్రీ పి. గుప్తయ్య వేసిన ప్రశ్నలకు సమాధానంగా మంత్రి తెలిపారు తేశారు. ఈ ప్రాజెక్టుపై మొత్తం ఖర్చు 40 లక్షల రూపాయలని అంచనా వేయబడిందనీ, దీనిక్రింద మొత్తం 2880 ఎకరాలు సాగులోకి వస్తాయనీ శ్రీ సిద్ధారెడ్డి వివరించారు.

పల్నాడు తాలూకాలోని భట్రుపాలెం ప్రాజెక్టుకు 3.21 లక్షల రూపాయలతో 1969 మార్చిలోగా నిర్మించటానికి ప్రభుత్వం సన్నాహాలు చేయగలదని శ్రీ పి. సుబ్బయ్య రచితరులకు మంత్రి హామీ యిచ్చారు. ఈ ప్రాజెక్టుక్రింద యింతవరకు 1.80 లక్షల రూపాయలు ఖర్చు అయినదని, ఈ ప్రాజెక్టు పని 1963—64 సంవత్సరంలో చేపట్టినట్లుగూడా మంత్రి తెలిపారు.

కొత్త పథకాల నిర్మాణం చేపట్టినప్పుడు లోపభూయిష్ఠం చేయకుండా పథకం ప్రభుత్వం తప్పకుండా పరిశీలిస్తుందని శ్రీ బి. తిమ్మారెడ్డికి నీటిపారుదలశాఖామంత్రి బదులు యిచ్చారు.

కేరళలో కమ్యూనిస్టు పార్టీల తగాదా

రాజీ సూచనకు మార్క్సిస్టుల వైముఖ్యం

తిరువేంద్రం, జూన్ 28 : కేరళ యునైటెడ్‌ఫ్రంట్‌లోని కమ్యూనిస్టుపార్టీల ఒకరిపై ఒకరు చేసికొన్న ఆరోపణలన్నీ ఏర్పడిన పరిస్థితిని అధిగమించేందుకు నిన్న, మొన్న జరిగిన సమన్వయ సంఘ సమావేశంలో పరిష్కారమేదీ కుదరలేదు. ఈ సంఘం నిన్న, మొన్న కలిసి 20 గంటలకాలం యీ సమస్యను చర్చించింది. తిరిగి నేడు సమావేశం కావాలని నిర్ణయించారు.

కమ్యూనిస్టు పార్టీల మధ్య సరి అగాదా పరిష్కారానికి కొన్ని రాజీమార్గాలను ఈ సమావేశంలో సూచించడం జరిగిందని ఫ్రంట్ సన్నిహిత వర్గాలవారు చెప్పారు. కాంగ్రెస్, తిరుగుబాటు కేరళ కాంగ్రెస్‌పార్టీలతో కలిసి అతివాద కమ్యూనిస్టేతర మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయడానికి కుట్ర పన్నుతున్నట్లు మితవాద కమ్యూనిస్టుపార్టీకి చెందిన పారిశ్రామిక శాఖామంత్రి శ్రీ టి. వి. థామస్‌పై మార్క్సిస్టులు చేసిన ఆరోపణలకు సంబంధించి ప్రాథమిక ఆధారాలేమీ లేవు కాబట్టి యీ విషయాన్ని ఇంతటితో వదలివేయాలని ఒక సూచన చేయబడిందని తెలిసింది. నేటి సాయంకాలం జరిగే సమావేశంలో యీ మేరకు ఒక తీర్మానం ప్రతిపాదించ బడవచ్చు.

నేటి చర్చలలో కూడా అతివాదులు తమ ఆరోపణలకు ఆధారాలు వేటినీ తెలియచేయలేదు.

ఫ్రంటును పటిష్టంగా ఉంచాలంటే, రాజీ మార్గం ఒక్కటే సత్యతరమని ఫ్రంట్ వర్గాలవారు అన్నారు. రాజీ సూచనపై యిష్టాగోష్ఠి సంప్రదింపులు జరుగుతున్నాయి.

ఈ రాజీ సూత్రానికి అతివాదులు అంత ఉత్సాహంగా లేరు. ఆరోపణలను, ప్రత్యారోపణలు ఒకే విధంగా పరిగణించాలని వీరు వాదించారు.

శ్రీ థామస్‌పై ఆరోపణలను ఋజువు చేయలేనప్పుడు మార్క్సిస్టులు క్షమాపణ చెప్పుకోవాలని మితవాదులు పట్టుబట్టారు.

నామినేటెడు ఆంగ్లో ఇండియన్ సభ్యుడు శ్రీ ఎస్. పి. దాలు ఆందజేసిన సమాచారం ఆధారంగా తాము ఆరోపణ చేసినట్లు ముఖ్య మంత్రి శ్రీ నంబూద్రిపాద్ చెప్పారు.

అయితే తాము యీ విషయమై ఎలాంటి సమాచారం యివ్వలేదని శ్రీ దాలూ ఒక ప్రకటన చేశారు.

రాజమండ్రి, జూన్ 25: తూర్పు గోదావరిజిల్లా "లాస్సిపూడి" గ్రామంలో జరిగిన హత్యకేసు విచారించిన—జిల్లా అదనపు సెషన్సు జడ్జీ శ్రీ ఎం. ఏ. ఖాదర్‌ఖాన్, ముద్దాయి అయిన శ్రీ సబ్బెళ్ళ సత్యనారాయణరెడ్డికి జీవిత కైదుశిక్ష విధిస్తూ నిన్నటి రోజున తీర్పు యిచ్చారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ సుర్రాల సత్యేంద్రకృష్ణ నేరారోపణల తరపున వాదించారు. (స్వ.వి.)

భీమవరం పురపాలక సంఘం ఎన్నికల ఫలితాలు

గన్నాబత్తుల, తటవర్తి, జానకీరామరాజుల విజయం : మధుసూదనరావు పై [illegible] వూదు గెలుపు

భీమవరం, జూన్ 28: భీమవరం పురపాలక సంఘానికి ఈ నెల 27 వ తేదీన జరిగిన ఎన్నికల ఫలితాలు నేడు ప్రకటించారు.

వార్డులు వారీగా గెలుపొందిన వారి పేర్లు, వారికి వచ్చిన ఓట్లు ఈ క్రింది విధంగా వున్నాయి: (బాకెట్సులో వున్నది వోడిపోయిన వారి పేర్లు : ఒకటవ వార్డు : పాలూరి కోటేశ్వరరావుయ్య—706(దంతలూరి వెంకట కృష్ణంరాజు 489)

2వ వార్డు : కొంతేటిపూడి కృష్ణమోహన్ 641(పిరిపల్లి వెంకటేశ్వరరావు నాయుడు 592) రిజర్వుడు కుంచేపూడి మంగతాయారు—714.

3 వ వార్డు : బంకిన జానకి రామరాజు 555 (వెనుపుత్తి సూర్యనారాయణరాజు 337)

4 వ వార్డు : గన్నాబత్తుల వెంకటప్పయ్య నాయుడు (మాజీ వైస్ చైర్మన్) 632 (యు. సత్యం సెట్టి వెంకన్న 545)

రిజర్వుడు: పల్లపర్తి అప్పారావు—601 (ఉప్పిగపూడి 503)

5 వ వార్డు : గాలి వెంకటకృష్ణమూర్తి 562 (గొంటిపట్ల వెంకన్న—292)

6 వ వార్డు : తొండాడ సత్యనారాయణ—558 (గ్రంథి అదినారాయణ 143)

7 వ వార్డు—పాలూరి రామమూర్తి 788 (ఇప్పలపి నాగేశ్వరరావు 118)

8 వ వార్డు : చిలకపాటి సుబ్బారావు 615 (పద్మపల్లి—60)

9 వ వార్డు : మింటే వెంకటరావు—368 (గుడ శ్రీమన్నారాయణ—283)

10 వ వార్డు : మింటే నాగేశ్వరరావు 631 (బొడ్డేత ఆదినారాయణ 495)

11 వ వార్డు : మెంటే శ్రీరామమూర్తి—574 (కారెల్ల ఈశ్వరరావు—329)

12 వ వార్డు బరిజ అప్పారావు—568 (సుంచి అప్పారావు 429)

13 వ వార్డు : సుంకర సీతారామ—456 (సుజగం అప్పలస్వామి 226)

14 వ వార్డు : సుంకర శ్రీరామమూర్తి 807 (తాతారావు—393)

15 వ వార్డు: భీమనాథం సత్యనారాయణ—378 (భీమనాథం గోపాలకృష్ణమూర్తి—344)

16వ వార్డు నాయుడు అప్పారావు—646(తాడి సింహాచలం—367)

17 వ వార్డు : పల్లం కనకారావు—580 (పల్లం శ్రీరామమూర్తి 294)

18 వ వార్డు : పేంద్రభద్రయ్య 528 (కంచర్లపల్లి బాబ్—342)

రిజర్వుడు పెనుమర్తి బసవంతులు—596 (పాపర్తి శేషయ్య 570)

19 వ వార్డు : కాళి సత్యనారాయణ—523 (యూసుబల సూర్యనారాయణ 345)

20 వ వార్డు : షేక్ దావూద్—610 (ఘాలు సుధాకరరావు—489)

21వ వార్డు : మువ్వల అప్పారావు—891 రిజర్వుడు: పెద్దిరెడ్డి—670 (పంచలూరి నారాయణమ్మ 426)

22 వ వార్డు : నంబుల చంద్రశేఖరరావు—629 (బాలుకాల సుబ్బారావు—562)

23 వ వార్డు : తూర్పు నరసింహమూర్తి—702 (అనం బాలకృష్ణ 81) (స్వ.వి.)

ఢిల్లీలో ఆంధ్ర కమీషనర్‌గా వేపా నియామకం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

న్యూఢిల్లీ, జూన్ 28—శ్రీకాకుళం వి. వేపా న్యూఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక కమిషనర్‌గా నియమితులయ్యారు. ఇంతవరకు ఆ పదవిలో పనిచేసిన శ్రీ సురప్పాను హైదరాబాదు రెవిన్యూబోర్డు సభ్యునిగా బదిలీ అయినారు.

శ్రీ వేపా ఆంధ్ర మహాజనసభకు ఢిల్లీలో ఇటీవే స్వీకారం చేస్తారు. శ్రీ సురప్పాను జూన్ 30 వ తేదీన ఆంధ్ర ప్రభుత్వ [illegible] ఇస్తు దయించి [illegible]

అమ్మకమునకు సిద్ధముగ నున్నవి

కృష్ణా సాంఘిక శాస్త్రము	.....	2—3 తరగతులకు.
కృష్ణా సామాన్య శాస్త్రము	.....	2—3 తరగతులకు.
కృష్ణా హిందీ ప్రైమర్	.....	...
క్రొత్త సింబస్ ఇంగ్లీషు రీడర్	.....	నెం. 1—3వ తరగతి.
ప్రారంభ వాణి గేయకము	.....	1—2 తరగతులకు.
వాణి బాలకథలు	.....	1—2—3—4 భాగములు.
ఆరోగ్య పాటమాల	.....	2—3—4—5 భాగములు.

ఉపాధ్యాయులకు, పుస్తక విక్రేతలకు, ప్రజలకు విజ్ఞప్తి:—
కొందరు ప్రచురణకర్తలు పై పుస్తకములను ప్రచురణ కాలేదని దుష్ప్రచారము చేయుచున్నారు. దానిని విశ్వసించక, మీకు కావలసిన పుస్తకములను భారీగా ఆర్డరు యిచ్చి తెప్పించుకొన ప్రార్థన.

దాచేపల్లి కృష్ణయ్య సన్స్,
బుక్ సెల్లర్స్ అండ్ పబ్లిషర్స్,
సిద్ధిం బజార్, హైదరాబాద్.

1, జూలై, 1968 నుండి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలు, దాని సబ్సిడియరీలు

పబ్లిక్ ప్రావిడెంటు ఫండు పథకం

క్రింద చందాలను అంగీకరిస్తాయి. ఈ పథకం దీర్ఘకాలిక పొదుపునకు అధికం చెయ్యటానికి భారత ప్రభుత్వంచే స్థాపించబడింది.

★ పన్ను విషయంలో లాభాలు
ఈ పథకానికి అమర్చిన మొత్తాలను పన్ను పేరి ఆదాయంనుండి తీసివేస్తారు. దీనివల్ల పన్ను వర్తించే ఆదాయపు పన్ను వుండదు. ఈ పథకంలోని నిలువ మొత్తాలపై సంపద పన్నుకూడా వుండదు.

★ జప్తి నుండి రక్షణ
పథకంలోని నిలువ మొత్తాలను ఏ కోర్టుగాని జప్తు చేయడానికి వీలుండదు.

★ నామినేషను వసతి
చందాదారునికి మరణం సంభవించినట్లయితే, 15 సంవత్సరాలు వేచియుండ నవసరము లేకుండా, మొత్తము డబ్బును పొందటానికి ఎవరినైనా పేర్కొనవచ్చును.

★ విత్‌డ్రాపట్లు, ఋణాలు
15 సంవత్సరాల తర్వాత మొత్తము డబ్బును విత్‌డ్రా చేసుకోవచ్చును. పాక్షికమైన విత్‌డ్రాలు, పరిమితిలో ఋణాలు కూడా లభించే వసతి వుంది.

★ చందాకట్టే పద్ధతి
సంవత్సరానికి కనీసం 100 రూపాయలనుండి 15,000 రూపాయల వరకు మీకు తంతా కట్టవచ్చును. ఎప్పుడైనా, ఎంత మొత్తమైనా, ఎన్ని నెలలలోనైనా 5 రూపాయల గుణకాలలో మీకు నచ్చినట్లు చందా కట్టవచ్చును. కాని నెలవారీ నెలకు ఒకదానికి మించి వుండరాదు. ప్రస్తుత సంవత్సరంలో ఈ చందాలకు సంవత్సరానికి 4.8% వడ్డీ లభిస్తుంది.

స్వంత వుద్యోగములేని డాక్టర్లు, లాయర్లు, పత్రికా, వ్యాపారస్తులూ పొదుపు పొందుతున్నవారు కూడా స్వచ్ఛందంగా ప్రావిడెంటు ఫండు ద్వారా పొదుపు చేయవచ్చును, వీరికి పన్ను విషయంలో ఎన్నో లాభాలు కూడా వుంటాయి.

పబ్లిక్ ప్రావిడెంటు ఫండు పథకము

ప్రజల పాలిటి వరము

ఈ పథకము మొత్తము పూర్తివివరాలు స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచీలలోను, దాని సబ్సిడియరీలలోను లభిస్తాయి.

ఆర్థిక మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వము

[illegible] 68/159

హరిజనుల హక్కుల రక్షణకుసమైక్యకృషి

రాష్ట్ర శాసనసభలోని అన్ని పక్షాల హరిజన సభ్యుల నిర్ణయం

హైదరాబాద్, జూన్ 27

రాజకీయ అనుబంధాలతో నిమిత్తం లేకుండా, సమైక్యమై, తమ వర్గం హక్కులను పరిరక్షించుకోవాలని ఆంధ్ర శాసన సభలో వివిధ పార్టీలకు చెందిన హరిజన శాసనసభ్యులు నిన్న సమావేశమై నిర్ణయించుకున్నారు.

"పేదలు, నిస్సహాయులు అయిన హరిజనులు, గిరిజనుల రక్షణకుగాను దేశవ్యాప్తముగా అమలుజరుపడానికి ఒక సమస్యాన్ని రూపొందించాలనికూడా వారు అంగీకరించారు.

హిందూ అగ్ర వర్ణాల వారు ఇటీవల హరిజనులపై జరిగిన అత్యాచారాలను ఈ సమావేశం నిర్ద్వంద్వంగా ఖండించింది. నష్టపడినవారి ప్రాణాలను, ఆస్తులను రక్షించవలసిందని సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది. 'కంచికర్ల'లో జరిగిన పాశవిక దాడులపట్ల పునరావృతం కాకుండా ప్రభుత్వము మధ్య గైకొనకపోతే, హరిజనులు తమంతతాము రక్షించుకొనడానికి అనుసరించదగు ఇతర మార్గాలను గురించి ఆలోచించవలసి వస్తుందని సమావేశం తన తీర్మానంలో పేర్కొన్నది.

ఈ తీర్మానం ప్రతులను పంపుటకు చేయబడింది.

హరిజనులు, గిరిజనులపట్ల 'అగ్ర వర్ణాల' వారిలో కొత్తగా దాన మన్నది ప్రజాస్వామ్య విరుద్ధ, రాజ్యాంగ విరుద్ధ దోరణులను సమావేశం ఖండించింది. అగ్రవర్ణాలవారు ఇదే విధంగా ప్రమాదకరమైన ప్రవర్తిస్తే హరిజనులు పూర్తిగా హిందూ సమాజంనుంచి వెళ్లిపోవచ్చునని వారు హెచ్చరించారు.

శాసనసభల్లోను, ఉద్యోగాల్లోను హరిజనులు రగు ప్రాతినిధ్యం లేకపోవడంపట్ల వారు 'రిక్త ఆసంతృప్తి'ని వ్యక్తంచేశారు.

(ప్రజాస్వామ్య, మతరాత వ్యవస్థ, సామ్యవాదాలలో విశ్వాసాన్ని పునరుద్ధరించడానికి 'అనారోగ్యకరమైన, ప్రమాదకరమైన వ్యవహారంగా' పరిగణించి వ్యాయమూర్తిచే దర్యాప్తు జరుపవలసిందని వారు విజ్ఞప్తి చేశారు.

(యు.ఎన్.ఐ.)

త్రిశూల్ శిఖరారోహణ

గుజరాత్ బృందంచే

న్యూఢిల్లీ, జూన్ 27 : గుజరాత్‌కు చెందిన పర్వతారోహక బృందం 23360 అడుగుల ఎత్తుగల త్రిశూల్ శిఖరాన్ని అధిరోహించింది. ఈ బృందం జూన్ 23 వ తేదీ మధ్యాహ్నం 2—30 గంటలకు ఈ శిఖరాన్ని అధిరోహించినట్లు తెలిసింది. ఈ బృందం నాయకునికన్నదుగుంది నే దిక్కడకు అందిన వర్తమానం తెలుపుతున్నది. మిగిలిన సభ్యులు, బకెట్సా ఈ శిఖరం అధిరోహించారు. త్రిశూల్ శిఖరాన్ని అధిరోహించిన భారత్, జపాన్ మహిళల బృందానికి నాయకత్వం వహించిన నందిని పటేల్ కూడా వీరితో కలరు. ఛత్రల్ పాటిల్, సురేష్‌దత్ ఈ శిఖరం అధిరోహించిన మిగతా సభ్యులు. సెర్పాన్ పేరు కొర్జీ.

ఈ శిఖరారోహణకు ద్వితీయ ప్రయత్నం జరుగుతుందని ఆ వర్తమానం తెలిపింది. రెండవ ప్రయత్నానికిగాను ఈ బృందం 22 వేల అడుగుల ఎత్తున శిబిరాన్ని ఏర్పాటు చేసింది.

లోగడ బ్రిటిష్, భారత బృందాలు, భారత్—బ్రిటిష్, భారత్—జర్మన్ బృందాలు సంయుక్తంగాను ఆరుసార్లు త్రిశూల్ శిఖరాన్ని అధిరోహించినవి.

భారత్ సేవక్ సమాజ

గంటల పంచాంగం

శ్రీ శోభకనామ సం. ఆషాఢ శు. తదియ: 19 8 సం. జూ 5 29 శనివారం శని: తదియ ఉ. 7.40 ఆశ్లేష: రా. 2.37 వర్జ్యం: ప. 2.50 మొదలు 4.31 వరకు.

1968 సం. జూన్ 30 ఆదివారం ఆది: చవితి ప. 8.8, పుష: రా. 3.27, వర్జ్యం: ప. 3.2 మొదలు 4.41 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన వనంబునకగ దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథము కేశవా.

మహాభారతము.

శ్రీ శోభకనామ సం. ఆషాఢ శు. తదియ: శనివారం

బియ్యం ధరలు

రాష్ట్రంలో ధాన్యం పుష్కలంగా పండినా, బియ్యం ధరలు తగ్గడంలేదు. పైగా పెరుగుతున్నాయి. కొన్ని ప్రాంతాలలో ఈ బియ్యం ధరలు పెరుగుతున్నమాట నిజమేనని రాష్ట్ర పౌర సరఫరాల మంత్రి కూడా అంగీకరించారు. కాని ఆయన అవి ఇప్పుడు తిగ్గుముఖం పడుతున్నట్లు చెబుతున్నారు. నిజంగా అది తగ్గుముఖం కూడా పడుతూ ఉండవచ్చు. అయినా ప్రభుత్వం గూడా తగు జాగ్రత్తలో ఉండక తప్పదు గనుక, ఈ ధరల విషయమై ఎప్పుడూ జాగరూకతతో ఉండటం అవసరం.

మనరాష్ట్రంలో ఈ బియ్యం ధరలను గురించి ఒక విచిత్రమైన పరిస్థితి కనిపిస్తున్నది. వర్షాలుకొంచెంపడటంఆలస్యం కాగానే ఈ ధరలు వెంటనే పెరుగుతున్నాయి ఇప్పుడు ఏదో ఆర్థిక సూత్రం ఇమిడిఉన్నదల్లే కనిపిస్తున్నది. ఇటువంటిస్థితిఏర్పడినప్పుడు ప్రభుత్వం తన చేతుల్లో ఉన్న నిలవలను విడుదలచేసి, ధర తగ్గించగలదని పౌర సరఫరాల మంత్రి అంటున్నారు. కాని ఇప్పుడు సరుకువిడుదల చెయ్యడం ఒక్కటే సమస్య కాదు. ఆ సరుకు, ఆ ధర పెరిగిన ప్రాంతాలకు సరఫరా అయ్యేట్లు కూడా చూడాలి. అది సరిగ్గా రవాణా కాకపోతే ధరలు చప్పిసమాట వినవు. కాబట్టి ఇప్పుడు ప్రభుత్వం ఈ విషయాన్నిగూడా దృష్టిలో పెట్టుకోవాలి.

రాష్ట్రంలో ఆహార ధాన్యాల పంట విషయం ఆలోచిస్తే, అద్భుత లోపం ఏమీ కనిపించడం లేదు. మిగులు కొంచెం తరిగినా, అసలు పంటకు లోపం రాలేదు. అయితే ఈ ధరల పెరుగుదలకు కొన్ని చోట్ల మిల్లర్లు ఏదో కారణం అవుతున్నారని కొందరు అధికారులు ఆరోపిస్తూ వచ్చారు. కాని విజయవాడ వంటి చోట మిల్లర్లే ముందుకు వచ్చి మొదటి పంట అక్కిళ్ళను కిలో ఒకటికి 94 పైసలు - లేక 100 పైసలకు చిల్లరగా గూడా అమ్మడానికి తమ సంసిద్ధతను ప్రకటించి ఉన్నారు. ప్రభుత్వం లెక్కిస్తూ సాంతాలలో గూడా మిల్లర్లను ఇటువంటి కృషికి ప్రోత్సహించడం ఈ సందర్భంలో చాలా వరకు కలసి వస్తుంది.

ఇంతకీ ఈ బియ్యం ధరల సమస్య అధికంగా పట్టణాలలోను, రాష్ట్రంలోని తరుగు ప్రాంతాలలోను కనిపిస్తుంది. ఇటీవల కొన్ని నిజాణాలలో అమలు జరిపిన రేషనింగు అనుభవం వలన అది ఈ సమస్యకు ఏవిధంగా నూ పరిష్కారమార్గ కాదని తేలిపోయింది. మన రాష్ట్రంలో అయితే తరుగు రాష్ట్రాల కోసంగాను బియ్యం సిగిల్చి సరఫరా చెయ్యడం నిమిత్తం ఈ పద్ధతి అవలంబించబడినా. తరుగు రాష్ట్రాలలో ఈ రేషనింగు పద్ధతి అనేక విపరీతాలకు దారి తీస్తున్నట్లు గోచరిస్తున్నది. ఇప్పుడిది మన రాష్ట్రంలో మిగులు బాగానే ఉన్నది గనుక, ఇప్పుడు రేషనింగ్ గోల పెద్దగా లేదు. ఇంకా విశాఖపట్టణంలో ఒక్కచోట ఈ రేషనింగు ఉన్నట్లు ఉంది. ప్రభుత్వం తన చేతిలోని నిల్వలను, రాష్ట్రంలో పండిన పంటను సక్రమంగా ప్రయోగిస్తే విశాఖపట్టణంలో గూడా ఈ రేషనింగ్ అనవసరం అవుతుంది.

అయితే ఇప్పుడు ఇంకో విషయాన్ని గూడా చెప్పవలసిఉంది. రైతులకు ఇచ్చే ధర విషయమై చాలామందికి ఆర్థికసూత్రాలను బట్టి గాక, రాజకీయ సూత్రాలను అవలంబించి మాట్లాడటం అలవాటైపోయింది. ఈ పద్ధతి ధరల ఎదుగుబొదుగుల మీదనే గాక, సరుకు రాకపోకడల మీద గూడా పనిచేస్తున్నది. రైతుకు సరైన ధర ఇవ్వవలసిందే. కాని ఆధర స్థిరంగా, నిలకడగా ఉండే స్థితినిగురించి గూడా ఆలోచించాలి. ఎందుచేతనంటే ఇప్పుడు ప్రభుత్వం ఒక్క రైతు విషయమే గాక, వాడికందారుని యొక్క యోగక్షేమాలను గురించి కూడా విచారించవలసి ఉంది. ప్రభుత్వంలో ఉన్నవారు గూడా కొందరు ధరలనుగురించి అశాస్త్రీయప్రసంగాలు చేస్తూ ఉన్నప్పుడు, రాష్ట్రంలో ఆ ధాన్యాల ధర పరిస్థితి గూడా అశాస్త్రీయంగా, అరాచకంగా తయారై, యిదార్థస్థితిని మరుగున పడవేస్తున్నది. కాబట్టి ధరల విషయానికి సంబంధించినంత వరకు ప్రతిఒక్కరూ బాధ్యతతో వ్యవహరించ వలసిన అవసరం కనిపిస్తున్నది.

అమెరికాలో 7500 మంది భారతీయ విద్యార్థులు

న్యూఢిల్లీ, జూన్ 28 : విదేశాలలో ఉన్న భారతీయ విద్యార్థులలో సగంమంది అమెరికాలోనే ఉన్నారని, శాస్త్రీయ పారిశ్రామిక పరిశోధన మండలికి చెందిన శాస్త్రీయ, సాంకేతిక సిబ్బంది డైరెక్టరేట్ జరిపిన పరిశీలనలో తేలింది.

1967లోనుండి అమెరికాలోని వివిధ విశ్వవిద్యాలయాలలో, తదితర సంస్థలలో 7500 భారతీయులు విద్యాభ్యాసం లేదా పరిశోధన చేస్తున్నారు.

వీరిలో సగం మంది ఇంజనీరింగ్, టెక్నాలజీ రంగాలలోను, సగానికంటే మంది శాస్త్ర పరిశోధనలోను, ఇరవై శాతం మంది వైద్య రంగంలోను ఉన్నారు.

సోషల్ సైన్సులు, హ్యూమానిటీస్ రంగంలో 750 పైచిలుకు ఉన్నారు. నిర్వహణ పద్ధతుల అధ్యయనాన్ని 300 మంది సాగిస్తున్నారు.

అమెరికాలోని భారతీయ విద్యార్థులలో 75 శాతం మంది పట్టు గ్రాడ్యుయేట్ కోర్సులను అభ్యసిస్తున్నారు లేదా రీసెర్చి చేస్తున్నారు.

మళ్లీ భారత్‌కు ఫైరర్ ప్రయాణం

బాన్, జూన్ 27 : తాను చదివి భారతదేశం వెళ్లాలని ఘనమైన ఫెలోషిప్పు స్పెయిన్ మిషనరీ ఫాదర్ విన్సెంట్ ఫైరర్ నిన్నటి ఏకేశ్వరులతో చెప్పారు.

తాను స్పెయిన్‌కు ఒకటి, రెండు నెలలు తలవుపై వచ్చాను, భారతదేశానికి తిరిగి రావడానికి వీలైనంత త్వరలో అనుమతిని కోరగలనని ఆయన చెప్పారు.

మహారాష్ట్ర ప్రభుత్వ అధికారులతో వచ్చిన విక్కట్టం గురించి అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడానికి ఆయన నిరాకరించారు. కాని భారతప్రభుత్వ అధికారులతో జరిపిన చర్చలు తమకు పూర్తి సంతృప్తికరంగా వున్నాయని శ్రీ ఫైరర్ తెలిపారు.

3వ కమ్యూనిస్టుపార్టీ త్వరలో అవతరణ

కలకత్తా, లేదా విజయవాడ నుంచి అధికార ప్రకటన వెలువడే అవకాశం

న్యూఢిల్లీ, జూన్ 28:

భారత్‌లో 'జ్వాలారుణమైన' మూడవ కమ్యూనిస్టుపార్టీ త్వరలోనే అవతరించనున్నది.

మార్క్సిజం — లెనినిజంపై మావో సే—టుంగ్ 'వ్యాఖ్యానం' పట్ల ప్రగాఢ విశ్వాసం కలిగినటువంటి రివిజనిస్టులున్నయా రివిజనిస్టుల బారినుంచి ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమాన్ని కాపాడేందుకు కంకణం కట్టినటువంటి 'జ్వాలారుణమైన' మూడవ కమ్యూనిస్టుపార్టీ అవతరించిందన్న ప్రకటన విజయవాడ నుంచి లేదా కలకత్తా నుంచి గాని త్వరలో వెలువడ వచ్చు.

గత ఏప్రిల్ నెలలో బర్ద్వాను ప్లీనంలో మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంపై తిరుగుబాటు చేసిన 'ఉగ్రవాదులు' ఈ నెల 29వ తేదీన విజయవాడలో తమ అనుయాయులతో ఒక సమావేశం జరుపనున్నారు.

ఇలాంటి సమావేశమే వచ్చేనెలలో కలకత్తాలోకూడా ఈ 'ఉగ్రవాదులు' జరుపదలచారు.

విజయవాడలోను, కలకత్తాలోనువేర్వేరుగా సమావేశాలు జరుపుతున్నప్పటికీ 'కమ్యూనిస్టు విప్లవవాదులతో' అఖిల భారత సమన్వయ సంఘాన్నొకదాన్ని ఉగ్రవాద నాయకులు ఇంతకు ముందే ఏర్పాటు చేశారు.

తమలాంటి విప్లవవాదులు దేశంలో ఎక్కడ వున్నాసరే గాలించి తమలో కలుపుకొనడానికి ఈ సమన్వయ సంఘం వారు గట్టి కృషి చేస్తున్నారట.

పరిభ్రమణం ముగిసినట్లే !

భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమంలో నాలుగేళ్ళనాడు ప్రారంభమైన పరిభ్రమణం దాదాపు పూర్తికావచ్చినట్లు భావించబడుతోంది.

1964 లో శ్రీయుతులు సుందరయ్య, ఎ. కె. గోపాలన్, నంబూద్రిపాద్, మాకినేని బసవపున్నయ్యల నాయకత్వాన 'మార్క్సిస్టులు' అనబడేవారు ఆనాటికి సంయుక్తంగా వున్న కమ్యూనిస్టు పార్టీ నుంచి బయటకు వచ్చారు.

కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం 'విచ్ఛిన్నకరమైన, నిరంకుశమైన' పద్ధతులను అనుసరిస్తున్నదని సుందరయ్య ప్రభృతి 'మార్క్సిస్టు' నాయకులు ఆనాడు దూషించారు.

అదేవిధంగా ఈ నాడు మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ నాయకత్వంపై 'ఉగ్రవాదులు' వారి నాయకులు ధ్వజం ఎత్తారు. పార్టీ పాలిట్ బ్యూరో నాయకత్వం 'విచ్ఛిన్నకర నిరంకుశ పంథా' చేపట్టినదని ఉగ్రవాదులు తిరుగుబాటు చేశారు.

విపత్కర పరిణామం

మార్క్సిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సుందరయ్య ఇటీవల 'ఒప్పుకున్నదాన్ని' బట్టే తాజా పరిణామం ప్రత్యేకతను గుర్తించవచ్చును. ఉగ్రవాదులు తమ పార్టీ నుంచి వీరిపోవడం దేశంలో కమ్యూనిస్టు ఉద్యమానికి గట్టి దెబ్బ. ముఖ్యంగాపార్టీకి బలమైన కేంద్రాలలో ఒకటైన ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యమానికి తీవ్రాఘాతం తగులుతుందని శ్రీ సుందరయ్య తన ప్రకటనలో ఆమోదించారు.

కాని శ్రీ టి. నాగిరెడ్డి మరి ముగ్గురు ఉగ్రవాద నాయకులను పార్టీనుంచి బహిష్కరించినందుకు సుందరయ్య విచారం తెలుపలేదు. ఈ ఉగ్రవాదులకు ఆంధ్రలో తగినంత బలం వున్నప్పటికీ, వారు పార్టీ పంథానుక్రమ శిక్షణను నిరంతరం ఉల్లంఘిస్తున్నందున (పొరపాట్లుదిద్దుకునేందుకు అనేక సార్లు అవకాశం యిచ్చిన మీదట) తాము క్రమశిక్షణ చర్య తీసుకోవలసి వచ్చిందని ఆయన సమర్థించుకున్నారు.

మావో భక్తుల 'ఉగ్రవాదం'

మార్క్సిస్టు పార్టీ నాయకత్వంపై తిరుగుబాటు ధ్వజం ఎత్తిన వారిని 'తీవ్రవాదులు'అని లేదా 'ఉగ్రవాదులు' అని పర్కిస్తున్నారు. వీరు 1962లో చైనా దురాక్రమణ జరిపిన తర్వాత చైనీయుల వ్రాతల వల్లను, పెకింగ్ రేడియో ప్రసారాల ద్వారాను ప్రభావితులై 'ఉగ్రవాదులు' అయ్యారట.

ముఖ్యంగా నక్సల్‌బరి ప్రహసనం జరిగిన తర్వాత చైనావారి వ్రాతలు, రేడియో ప్రసారాలు మరింత తీవ్రవర్ణనలో ప్రారంభమైనాయి. చైనా దోరణి మార్క్సిస్టు కమ్యూనిస్టు నాయకులను తలనొప్పి పుట్టించింది. అంతేకాదు, చైనా ప్రసారాలకు విరసన తెలుపుతూ ప్రకటనలు కూడా చేశారు.

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో బలవంతాన "వీరికల ఉద్యమాన్ని" 1959 లోనే ప్రారంభించిన చైనా నాయకులు, 1962లో భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులను "రివిజనిస్టులు"అని మొదటి సారిగా ముద్ర వేశారు. అదేవిధంగా ప్రస్తుత మార్క్సిస్టు పార్టీ నాయకత్వాన్ని కూడా గత యేడాది మధ్య భాగంలో చైనా నిందించింది.

మార్క్సిస్టు పార్టీ పాలిట్‌బ్యూరో ఇటీవల ప్రకటించిన "బహిరంగలేఖ"లో చైనా ప్రసారాలను ప్రస్తావించి, మార్క్సిస్టు పార్టీ నాయకత్వం "సయారివిజనిజం" పంథా చేపట్టినదని చైనా ఆరోపించగా, పార్టీలోని ఉగ్రవాదులు 1967 ఆగస్టు వరకు పార్టీ పంథాపట్ల ఎందుకు అభ్యంతరం తెలుపలేదని ప్రశ్నించింది.

ఉగ్రవాదులు ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని ఉగ్రవాదులు, "అవాలోచనగాను, నిమర్శన రహితంగాను", చైనా పిడివాదంతో యేకమవుతున్నారని పాలిట్‌బ్యూరో తన లేఖలో నిమర్శించింది.

ఉగ్రవాదులు "అతివాద ఒంటెత్తు యస్సాహసిక పంథా"అనుసరిస్తూ, సోవియట్ రష్యా సామ్రాజ్య వాద దేశమని, జాతీయ విముక్తి ఉద్యమాలకు ద్రోహం చేయడానికి అమెరికాతో కలసి పని చేస్తున్నదని వాదించడం అర్థరహితంగా వున్నదని మార్క్సిస్టు నాయకత్వం నిమర్శించింది.

సోవియెట్ నాయకత్వం మార్క్సిజం—లెనినిజం లోని కొన్ని ప్రాథమిక సూత్రాలకు వస్తిచెప్పి 'రివిజనిస్టు' గా మారిపోయినదని సోవియెట్ దేశం సోషలిస్టు రాజ్యమేనని మార్క్సిస్టు నాయకత్వం పరిగణిస్తున్నది.

మార్క్సిజం — లెనినిజానికి చైనా పార్టీ చేస్తున్న సేవ పట్ల తనకు గౌరవ భావం వున్నప్పటికీ, భారత దేశంలో విప్లవానికి మార్గం చూపే హక్కు దానికి లేదని ఈ నాయకత్వం భావిస్తున్నది. దేశంలోని స్థితిగతులన్నవి అవగాహనకు వచ్చే హక్కు తనకే కలదని స్పష్టం చేస్తూ చైనా జోక్యాన్ని ఖండించింది.

బూర్జువా—భూస్వామ్య నిరంకుశాధికారం గల ప్రభుత్వం వున్నచోట సాయుధ పోరాటం ద్వారానే విప్లవం సాధ్యమని, ఈ పంథా అని వార్యమని ఉగ్రవాదుల విశ్వాసం. కాని పాలిట్ బ్యూరో బహిరంగలేఖ ఈ వాదాన్ని నిరాకరించింది. "అక్కడక్కడ చెదురు మదురుగా రైతులు, గిరిజనులు జరుపుతున్న పోరాటాలను చూచినమీదట ఉగ్రవాదులు సైతం అభిప్రాయానికి వచ్చారు. కాని ఈ పోరాటాలు మనదేశంలోని రైతాంగం సంఖ్యలో పోల్చుచూస్తే సముద్రంలో చిన్న దీవులు వున్నట్లుగా, భావించాలని పాలిట్ బ్యూరో తెలుపుతున్నది."

పార్టీలో అంతర్గత పోరాటం

సంయుక్త కమ్యూనిస్టు పార్టీ పని చేస్తున్న నాటి నుంచి ఈ అంతర్గత పోరాటం కొనసాగుతూనే వున్నది. పార్టీలోని మార్క్సిస్టులు జాతీయ అంతర్జాతీయ సమస్యలపై లేఖామాత్రంగా విభేదాలు కలిగివున్నప్పటికీ, సంయుక్త కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన్ని అనగా సోవియెట్ అనుకూలమైన డాంగే వర్గాన్ని—వ్యతిరేకించడంలో కలిసికట్టుగానే వుండేవారు.

(అప) ఖ్యాతి గాంచిన డాంగే లేఖలు

పార్టీలో అంతర్గత పోరాటం పతాకస్థాయికి చేరుకున్నదశలో (అప) ఖ్యాతిగాంచిన 'డాంగే లేఖలు' అనబడే పత్రాలను మార్క్సిస్టులు వజ్రాయుధంగా చేపట్టి డాంగె సవా మితవాద నాయకత్వంపై దండయాత్రచేసి తుదకు కొత్త పార్టీ స్థాపించారు.

మార్క్సిస్టుపార్టీ అవతరించిన తొలి మహాసభ జరిగిన నాటినుంచి, అంతర్జాతీయ సిద్ధాంత సమస్యలపై మచ్చలిక పత్రాలకుతుది రూప మివ్వడానికి మార్క్సిస్టులు అనేకసార్లు ప్రయత్నించి విఫలమయ్యారు.

దీర్ఘకాలం, పోషికతో పనిచేసి 'ముడి సరుకు'ను ఒక కొలిక్కి తెచ్చిన తర్వాత గత ఏప్రిల్‌లో బర్ద్వాను ప్లీనం ఏర్పాటుచేశారు.

తీవ్రవాదులను బుజ్జగించే దృష్టితో అనేక సవరణలు చేర్చబడిన సిద్ధాంత పత్రాన్ని తీవ్రవాదులు ఆమోదించ గలరని నాయకత్వం భావించింది, కాని తీవ్రవాదులు ఈసారి గూడా ఎదురుతిరిగారు. ఇలా ఎదురు తిరగడమే కాకుండా తమ బలాన్ని పెంచుకోడానికి (ముఖ్యంగా ఆంధ్రలో) ప్రయత్నాలు ప్రారంభించారు కూడా.

37 వేల మందికి పైగా ఇంజనీర్ల నిరుద్యోగం

దక్షిణాది రాష్ట్రాలలో ఎక్కువగా ఉన్న పరిస్థితి: నానాటికి పెరుగుదల

న్యూఢిల్లీ, జూన్ 28 : 37,500 మంది ఇంజనీర్లు నిరుద్యోగులుగా ఉన్నట్టు పరిశీలన వల్ల తేలుతున్నది. 7500ల మంది ఇంజనీరింగ్ పట్టభద్రులు, 30 వేలమంది డిప్లమోదారులు నిరుద్యోగులుగా ఉన్నట్లు సాంకేతిక సిబ్బంది శాస్త్రీయ, సాంకేతిక సిబ్బందివిభాగం వారు సేకరించిన సమాచారాన్నుసరించి తెలుస్తున్నది.

సివిల్ ఇంజనీర్లకన్నా మెకానికల్, ఎలెక్ట్రికల్ ఇంజనీర్లు ఎక్కువమంది నిరుద్యోగులుగా వున్నారు.

నిరుద్యోగులుగావున్న ఇంజనీర్లసంఖ్య దక్షిణాది రాష్ట్రాలలో ఎక్కువగా ఉంది. సాంకేతిక సంస్థలనుంచి వెలువడుతున్న ఇంజనీర్ల శాతాన్ని పరిగణనలోకి తీసుకున్నప్పుడు తూర్పుప్రాంతంలో నిరుద్యోగం ఎక్కువగా వుంది.

పశ్చిమభారతంలో ఇంజనీర్ల నిరుద్యోగం శాతం తక్కువ. 24 శాతం పట్టభద్రులు, 28 శాతం డిప్లమోదారులు నిరుద్యోగులుగా వున్నారు. 1966, '67లో ఉత్తీర్ణులయిన వారిసంఖ్య లదారంగా యీ వివరం తెలుస్తున్నది.

1961 నుంచి పట్టభద్రులలో నిరుద్యోగం నాలుగునుంచి ఆరుశాతంవరకు డిప్లమోదారులలో ఏడునుంచి 18 శాతానికి పెరిగింది.

గత అయిదు సంవత్సరాలలోను సగటున సాలుకు రెండ్రెట్లమంది పట్టభద్రులకు, 11 వేలమంది డిప్లమోదారులకు ఉద్యోగాలు లభించాయి.

నిరుద్యోగులుగావున్న పట్టభద్రులలో—మూడింట ఒకవంతు, డిప్లమోదారులలో అయిదింట ఒకవంతు మంది మొదటి శ్రేణిలో ఉత్తీర్ణులయినారు.

ఇంజనీర్లను ప్రస్తుతం పనియోగించుకుంటున్న పద్ధతివల్ల ఇంజనీర్లందరకు, సాంకేతికవేత్తలకు పూర్తిగా ఉద్యోగాలు లభ్యం కాజాలవని ఆ పరిశీలన నివేదిక తెలియజేస్తున్నది. బాగా ఆదాయం పెరుగుదలతోటు ఇంజనీర్లసంఖ్య పెరుగుదలకన్నా చాలా తక్కువ. ఈ రెండు సరిసమానంగా ఉండవు. ఆదాయం పెంపుదలకు ఎక్కువమంది ఇంజనీర్లను, సాంకేతికవేత్తలనునియోగించుకోవాలని పేర్కొనడం జరిగింది.

ప్రస్తుతానికి ఆధారపడే మార్గాలు మిలిటరీ, లక్షిప్తి పథకాలలో, డిఫెన్స్, సర్వే, నిర్వహణ కార్యకలాపాలలో అనుసరిస్తే ఇంజనీర్లను పూర్తిగా ఉపయోగించుకోవడం సాధ్యం కాగలదన్నారు.

పట్టభద్రులలోను, డిప్లమోదారులలోను సీనియర్ ఇంజనీర్ల నిరుద్యోగం ఎక్కువగా ఉంది. పట్టభద్రులలో ఎలెక్ట్రికల్ ఇంజనీర్లు తరువాతస్థానం ఆక్రమిస్తున్నారు. డిప్లమోదారులలో సివిల్ ఇంజనీర్లు నిరుద్యోగంలో తరువరిస్థానం వహిస్తున్నారు.

ఎంప్లాయిమెంటు ఎక్సేంజి వారి సమాచారం సదుపరించి సివిల్ ఇంజనీరింగ్ పట్టభద్రులు ఎక్కువ నిరుద్యోగానికి గురవుతున్నట్టు తెలుస్తున్నది. మెకానికల్ ఇంజనీర్లు కూడా ఎక్కువగానే ఉన్నారు. వారి తరువాత సివిల్, మెకానికల్ ఇంజనీర్లు వస్తారు.

ఉద్యోగం ఉన్నవారు కొందరు మంచి ఉద్యోగంకోసం యత్నిస్తున్నారు.

నిరుద్యోగులుగావున్న ఇంజనీర్లలో ఎక్కువ మందికి ఏమాత్రం అనుభవంలేదు. పట్టభద్రులలో 11 శాతంమందికి మాత్రమే కొంత అనుభవం ఉంది. డిప్లమోదారులలో 16 శాతంమందికి మాత్రమే కొంత అనుభవం ఉంది.

అరునుంచి ఎనిమిది శాతంవరకు ఒక సంవత్సరంపైగా నిరుద్యోగులుగా ఉన్నారు.

దేశంలోగల వివిధ సాంకేతిక శిక్షణాలయాలనుంచి సేకరించిన సమాచారాన్నుసరించి 1966 బ్యాచ్‌లో 19 శాతం పట్టభద్రులు, డిప్లమోదారులలో 52 శాతం 1967 బ్యాచ్‌లో 34 శాతం పట్టభద్రులు, 67 శాతం డిప్లమోదారులు నిరుద్యోగులుగా ఉన్నారని తెలుస్తున్నది.

దక్షిణాది ప్రాంతంలో నిరుద్యోగులుగా వున్న ఇంజనీరింగ్ పట్టభద్రుల సంఖ్య రెండు వేలకుపైగా ఉంటుంది.

జంటనగరాలలో బియ్యం ధరల తగ్గింపుకు చర్యలు

జులైనుంచి సన్నబియ్యం కిలో 1.05 లకు ప్రభుత్వంచే సరఫరా: రెవిన్యూమంత్రి వెల్లడి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 28:

జులై మొదటి తేదీనుంచి జంటనగరాలలో బియ్యం ధరలు తగ్గించే ఉద్దేశ్యంతో రేషను దుకాణాలలో సన్నబియ్యం కిలో ఒకటికి ఒక రూపాయి ఐదుపైసల చొప్పున అమ్మడానికి ప్రభుత్వం సరఫరా చేస్తుందని రెవిన్యూమంత్రి శ్రీ వి.బి. రాజు చెప్పారు.

మునుపటిబియ్యం తమ్మిన అదాయంవారికి పూర్తిగాను, పాత్రు అదాయం వారికి సగం అవసరాలు తీర్చేటట్లు ప్రభుత్వం సరఫరా చేస్తోంది.

బహిరంగ మార్కెట్‌లో సన్నబియ్యం అమ్మకానికెట్టి అధ్యయనంలేదు. నిజయవాడ, గుంటూరు కలెక్టర్లు దుంచికూడా ప్రభుత్వం నివేదికలు కోరింది.

మైసూర్, జూన్27—భూసంస్కరణల శాఖ మంత్రివర్గం రాచేనూరు పరిశీలనగా పోయిన ఉద్వర్తనమైన రంజకీలు పరిస్థితి పరిశీలించేందుకు కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీ బోర్డు జులై మూడవ తేదీన ఢిల్లీలో సమావేశమవుతుందని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప మైసూరులో ప్రకటించారు.

దినఫలం

నూతన వ్యవహారాలకు: జూన్ 29 శనివారం—ఉదయం గం 7—40 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. నక్షత్రం మంచిది కాదు. 30 ఆదివారం—ఉదయం 8—8 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిదికాదు.

ప్రయాణాలకు: జూన్ 29 శనివారం—ఉదయం గం 7—40 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. నక్షత్రం మంచిది కాదు. (మానసయోగం మంచిది.) 30 ఆదివారం—ఉదయం గం 8—8 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. నక్షత్రం సామాన్యం (ముద్గరయోగం మంచిదికాదు.)

జన్మదినఫలం: జూన్ 29—ఈ సంవత్సరం వృత్తి వ్యాపారాల్లో ఆదాయ వ్యయాలు రెండూ పెరుగుతాయి. ఇదివరకు మీ యెడల శుభావంగా ఉన్నవారు కూడాయిప్పుడు మీ అభిప్రాయాలను గౌరవిస్తారు. ఆర్థిక వ్యవహారాలు యిది వరకటి కంటే బాగా ఉంటాయి. సంవత్సరం మధ్యలో మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం వుంది. ఉద్యోగంలో యితరుల నిమిత్తం శ్రమకు గురికాగలరు. ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ సంతోషం లభిస్తుంది. విద్యార్థులు సాధారణంగా కృతార్థులు కాగలరు.

29_6_1968 శనివారం

శక సం. 1890 ఆషాఢ మాసం 8

మేషం

కొన్ని వ్యవహారాల్లో మీ మంచితనమే మీకు లుబ్బుదిని కలిగిస్తుంది. ఉద్యోగంలో అధికారుల ఆదరాభిమానాలను పొందగలరు. దైవకార్యాలు నెరవేరతాయి. భరనీ నక్షత్ర జాతకులకు మాత్రం కొంచెం బాగా ఉంటుంది.

వృషభం

వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. రాజకీయ వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. కృత్తికా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మిథునం

వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. సమయానికి యేదోఒక విధంగా డబ్బు చేతికి రాగలదు. సాహిత్య కళారంగాల్లో మీ కృషి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆర్ద్రానక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

కర్కాటకం

మీ చాకచక్యమే అన్ని వ్యవహారాల్లోను అనుకూలతను సాధించగలదు. సాంఘిక కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. ఆశ్లేషా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

సింహం

కొన్ని వ్యవహారాల్లో మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. మీ తాలూకు వస్తువులు పోయేప్రమాదం వుంది. ఆరోగ్యం బాగా ఉండదు. పుణ్యకార్యాలు చేస్తారు. పుబ్బానక్షత్ర జాతకులకు మాత్రం కొంచెం బాగా ఉంటుంది.

కన్య

వ్యాపారంలో మీ ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభదాయకంగా ఉంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. ఉత్తరానక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

తులం

అధికారుల వలన జరుగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది. ప్రయాణాలోచనలు చేస్తారు. బంధుమిత్రులను కలుసుకొంటారు. చిత్తా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృశ్చికం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకొన్నట్లుగా నెరవేరతాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సంతోషకరమైన వార్తలను వింటారు. జ్యేష్టానక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

ధనుస్సు

లాభంరావలసిన వ్యవహారాల్లోనే నష్టం వచ్చే పరిస్థితి యేర్పడుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో జోక్యం చేసికోవడం తగదు. అధిక వ్యయం జరుగుతుంది. పూర్వాషాఢా నక్షత్ర జాతకులకు మాత్రం కొంచెం బాగా ఉంటుంది.

మకరం

మీరు చేయవలసిన ముఖ్యమైన పనులు యీ దినం పూర్తిచేయడం మంచిది. వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. బంధుమిత్రులను కలుసుకొంటారు. ఉత్తరాషాఢా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కుంభం

వ్యాపారంలో సాటివారితో పోటీపెరుగుతుంది. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. పూర్వాభాద్రా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మీనం

ఇప్పుడు మీరు జరిపే వ్యవహారాల వల్ల మున్ముందు కూడా ఉపయోగం ఉంటుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. ఆరోగ్యం బాగా ఉంటుంది. రేవతి నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

—మయూఖ

లేఖలు

4, 5 ఫారంలు తప్పినవారు

ఆర్యా,

జూన్ 15 ఆంధ్రపత్రికలో ప్రభుత్వపు సిలబస్ మార్పులవల్ల 5 వ ఫారం తప్పిన విద్యార్థులకువచ్చిన సమస్యనుగురించి వ్రాశారు. ఇటువంటి చిక్కే నిరుడు 4వ ఫారం వారికి వచ్చింది. పాత పద్ధతిలో మూడవఫారం చదివిన స్థానంలో, నిరుడు నాల్గవఫారంలోకి వచ్చినవారికి సిలబస్‌లు మారి పాట్యాంశములు బరువై నిర్ణయించిన కోర్సు ఒక్కసారిగా చదవాల్సిన స్థితి ఏర్పడి వలువురు తప్పిపోయారు. అదేప్రమాదం ఈ సారి 5 వ ఫారం తప్పినవారికిని వస్తుంది. దీనంతటికి తగిన సవరణ ఒకటి కనిపిస్తుంది. ఈ ఏడు 4, 5 ఫారములు తప్పిన వారందరికి, 1, 2 నెలల వ్యవధిలో మళ్లీ పరీక్షలు పెట్టి అందులో 4వ ఫారం పాసయినవారిని 10 వ తరగతి పబ్లిక్ పరీక్షకు 5 ఫారం పాసయినవారికి ఎస్. ఎస్. ఎల్. సి. పబ్లిక్ పరీక్షకు తెలియస్తే — ఈ సిలబసుల మార్పులవల్ల

అణు[illegible]త్పత్తి తగ్గించే సమస్య

అమెరికాతో చర్చలకు రష్యా సంసిద్ధత: గ్రోమికో ప్రకటనపై వాషింగ్టన్ హర్షం

మాస్కో, జూన్ 28:

అణ్వస్త్ర రాకెట్ల నిర్మాణాన్ని పరిమితంచేసే విషయమై చర్చలు ప్రారంభించడానికి తాను సిద్ధంగా వున్నానని సోవియెట్ యూనియన్ నిన్న ప్రకటించింది.

సోవియట్ విదేశాంగ మంత్రి ఆండ్రి గ్రోమికో నిన్న ఇక్కడ సుప్రీం సోవియట్ (పార్లమెంటు) సమావేశంలో ప్రసంగిస్తూ పై విధంగా ప్రకటించారు.

అణ్వస్త్ర రాకెట్ల నిర్మాణాన్ని నిలిపివేయాలని లోగడ అమెరికా చేసిన ప్రతిపాదనను రష్యా తిరస్కరించింది. కాని ఇప్పుడు రష్యన్ నాయకులు తమ అభిప్రాయం మార్చుకున్నారు.

గ్రోమికో తన గంటన్నర ప్రసంగంలో వియత్నాం సమస్యను, అణ్వస్త్రాల వినియోగాన్ని నిషేధించేందుకు అంతర్జాతీయ ఒప్పందం, చైనా, అమెరికాలతో రష్యా సంబంధాలు మొదలైన సమస్యలను ప్రస్తావించారు.

అమెరికా, రష్యా సంబంధాలు సంతృప్తికరంగా అభివృద్ధి కాకపోవడానికి తనకు కారణం కనిపించడం లేదని గ్రోమికో అన్నారు.

అణ్వస్త్రాలను పూర్తిగా నిషేధించాలన్న వాస్తవ సమస్యను దృష్టిలో పెట్టుకుని అణ్వాయుధ వ్యాప్తి నిరోధం సమస్యను పరిష్కరించాలని రష్యా కోరుతున్నదని, అదే విధంగా అణ్వస్త్ర రాకెట్ల నిర్మాణాన్ని తగ్గించే విషయమై కూడా చర్చించడానికి తమ దేశం సిద్ధంగా ఉన్నదని చెబుతూ ఈ సమస్యపై అమెరికాలో చర్చలు జరుపుతామని మాత్రం ఆయన స్పష్టంగా పేర్కొనలేదు.

తమ రక్షణ వ్యూహంలో రాకెట్‌విధ్వంసక రాకెట్ల నిర్మాణం ప్రధానమైన భాగంగా ఉన్నందున లోగడ అమెరికా చేసిన ప్రతిపాదనలను త్రోసివుచ్చామని, జాన్సన్ యియల్నాం విధానం సమ్మతగినదిగా లేక పోవడం, రాకెట్ విధ్వంసక రాకెట్ల నిర్మాణం ప్రస్తుతం కొనసాగుతుండడంకూడా అమెరికా ప్రతిపాదనలను తాము తిరస్కరించడానికి కారణమని ఆయన వివరించారు.

యూరప్‌లో ఉభయ పక్షాల సైనికుల సంఖ్యను తగ్గించాలని గత మంగళవారం నాటు 'నాటో' కూటం దేశాలు, వార్సా సంధి రాజ్యాలకు చేసిన సూచనను గ్రోమికో తన ప్రసంగంలో ప్రస్తావించలేదు.

గ్రోమికో ప్రసంగాన్ని విని, చర్చించిన తర్వాత సుప్రీం సోవియట్ తమ ప్రభుత్వ విదేశాంగ విధానాన్ని ఆమోదిస్తూ తీర్మానించింది.

సోవియట్ యూనియన్ శాంతికోసం జరుపుతున్న కృషిలో విబంధ రాజ్యాలు మిత్ర రాజ్యాలుగా ఉన్నవని గ్రోమికో తన ప్రసంగంలో అభివర్ణించినట్లు పి. టి. ఐ. విలేకరి బి. ఆర్. వాట్స్ పంపుతున్నాడు.

రష్యా, నిబంధ రాజ్యాలతో సంబంధాలు విస్తరింప చేసుకునే విధానాన్ని కొనసాగించగలదని ఆయన ప్రకటించారు.

కలుపు పీడన నుంచి విముక్తి పొందడానికి జరుగుతున్న పోరాటాలకు, జాతీయ విముక్తి ఉద్యమాలకు రష్యా ఎల్లప్పుడూ సహాయం చేస్తుందని సోవియట్ యిచ్చారు.

చైనాతో సంబంధాలు మెరుగు పరుచుకొనడానికి రష్యా చేస్తున్న ప్రయత్నాలు మావో ముటా చర్యల వల్ల విఫల మవుతున్నవని, అన్ని రంగాలలోను రెండు దేశాలమధ్య సంబంధాలు పూర్తిగా నిలిచి పోయినవని గ్రోమికో తెలిపారు.

మావో ముటా రష్యాపై ఇప్పటికీ విద్రోహ చర్యలు కొనసాగిస్తూనే ఉన్నదని అన్నారు.

జర్మనీ సమస్య

జర్మనీ సరిహద్దుల సమస్య ఏనాడో పూర్తిగా పరిష్కరించ బడిందని మళ్లీ దీన్ని తిరుగదోడే ప్రశ్నలేదనీ, తూర్పు యూరప్ రాజ్యాలకు సరిహద్దులుగా ఉన్న జర్మనీ సరిహద్దులను కాపాడేందుకు వార్సా సంధిరాజ్యాలు యావత్తు ఏకగ్రీవంగా పై నిలబడే ఉన్నవని ఆయన ఉద్ఘాటించారు.

బెర్లిన్ విషయాన్ని ప్రస్తావించి ఈ నగరంపై పాశ్చాత్యులు చేయదల్చితే వెంటనే తిరుగుబెబ్బ కొట్టగలమని ఆయన చెప్పారు.

వాషింగ్టన్, జూన్ 27 : అణ్వస్త్రరాకెట్ల నిర్మాణాన్ని పరిమితం చేసే సమస్యపై చర్చలు ప్రారంభించడానికి తాము సిద్ధంగానే ఉన్నామని, సోవియట్ విదేశాంగ మంత్రి గ్రోమికో చేసిన ప్రకటన పట్ల అమెరికా విదేశాంగ శాఖ హర్షం ప్రకటించింది.

విదేశాంగ శాఖ ప్రతినిధి రాబర్ట్ మెక్లాస్కీ నిన్న ఇక్కడొక ప్రకటన చేస్తూ ఈ ముఖ్యమైన, క్లిష్టమైన సమస్యపై చర్చించాలని అమెరికా ఎంతో కుతూహలపడుతోందని రష్యా ప్రకటనవివరాల కోసం ఎదురుచూస్తున్నామని చెప్పారు.

కృష్ణా, గోదావరి జలాల వివాదం

ప్రభుత్వం ఒకప్రకటన చేయాలని వామపక్షాల విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 27 : కృష్ణా గోదావరి నదీజలాల వివాదంపై ప్రభుత్వం ఒక ప్రకటన చేయాలని శ్రీ వామపక్షాల గోపాల కృష్ణయ్య నేడు శాసనసభలో కోరారు.

సభాపతి శ్రీ బి.వి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఆ విధంగా ప్రకటన చేయడం ప్రభుత్వానికి సాధ్యంకాదని, సభ్యుడు ప్రశ్నమూలకంగా తీర్మానం ఇస్తే, ఈ సమస్యపై ప్రకటన చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరడానికి వీలు ఉంటుందని అన్నారు.

భారత్, మలేసియాలమధ్య సహకార రంగాలు

ఢిల్లీలో ఉభయ దేశాల ప్రతినిధి వర్గాల సమాలోచనలు ప్రారంభం

న్యూఢిల్లీ, జూన్ 28 : విద్య, ఆర్థిక, సాంకేతికమైన, రక్షణ రంగాలలో ఇతోధికంగా సహకరించుకొనడానికి గల అవకాశాలను పరిశీలించేందుకు నిన్న ఇక్కడ చర్చలను ప్రారంభించిన భారత్, మలేసియా దేశాల ప్రతినిధి వర్గాలు నాలుగు పరిశీలక బృందాలుగా ఏర్పడ్డాయి.

ఏమే అంశాల విషయంలో భారత్ సహకారం మలేసియాకు అవసరమో ఈ బృందాలు నిర్ధారణ చేస్తాయి.

పరిశీలక బృందాలు జులై 2వ తేదీలోగా ఏవిధ మంత్రిత్వ శాఖల అధికారులను కలుసుకుంటాయి. రెండవ తేదీ మధ్యాహ్నం జరిగే విస్తృత సమావేశంలో ఒప్పందాలను ఖరారు చేస్తారు. ఈ చర్చల సమయంలో సాంస్కృతిక ఒప్పందం గురించి సమాలోచనలు జరుపుతారు. వాణిజ్య ఒప్పందంపై రెండు వైపుల్లో చర్చలు జరుగుతాయనుకుంటున్నారు.

ఏడుగురు సభ్యులు గల మలేసియా ప్రతినిధివర్గానికి శ్రీటాన్ శ్రీ అబ్దుల్ ఖాదిర్, భారతీయ ప్రతినిధివర్గానికి విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ టి. ఎన్. కౌల్ నాయకత్వం వహిస్తున్నారు.

ఉభయదేశాలవిశ్వవిద్యాలయాలమధ్య సంబంధాలగురించి సాంస్కృతిక బృందాల మార్పిడి గురించి ఈ దేశంలోగల విద్యా సౌకర్యాల గురించి మొదటి పరిశీలకబృందం విద్యా మంత్రిత్వశాఖలో చర్చిస్తుంది. మలేసియా నుంచి ఈ దేశానికి చదువుకోడానికి వస్తున్న విద్యార్థులసంఖ్య ఎక్కువపుతున్నా, భారతీయ డిగ్రీలను మలేసియా గుర్తించక పోవడంవల్ల విద్యార్థులు ఇక్కట్లకు పాలవుతున్నారు.

కౌల్ ఆశాభావం

మలేసియా ప్రతినిధివర్గం భారత్ యాత్ర వల్ల ఉభయదేశాల మధ్య సన్నిహిత సహకార, సమాలోచనలకాలం పరిఢవిల్లగలదని తాను ఆశిస్తున్నానని శ్రీ కౌల్ ప్రారంభ సమావేశంలో చెప్పారు.

ఉభయ దేశాల సన్నిహిత సంబంధాలను గురించి ఆయన ప్రస్తావిస్తూ, భారత ప్రధాని యిటీవల కౌలాలంపూర్‌ను సందర్శించడం వల్ల ఈ సంబంధాలు మరింతగా పటిష్టమైనా యన్నారు.

అస్సాంపునర్వ్యవస్థీకరణపై నిర్ణయానికి మరికొంత వ్యవధి

అఖిలపార్టీ గిరిజన మహాసభ తీర్మానం: ప్రత్యేక రాష్ట్రానికి ఆందోళన వాయిదా

షిల్లాంగ్ (నార్త్ కాచార్ హిల్స్), జూన్ 27: అస్సాం గిరిజన సమస్యపై సంతృప్తి కరమైన పరిష్కారానికి రావడానికి కేంద్ర ప్రభుత్వానికి మరికొంత వ్యవధి ఇవ్వాలని, ప్రత్యేక గిరిజన రాష్ట్రంకోసం జరిపే ఆందోళనను ప్రస్తుతానికి వాయిదా వేయాలనీ అఖిలపక్ష గిరిజన నాయకుల మహాసభ స్థూలంగా అంగీకారానికి వచ్చినట్లు తెలుస్తోంది.

అస్సాం పునర్వ్యవస్థీకరణపై కేంద్రానికి నిర్దిష్టకరమైన కాలపరిమితిని నిర్ణయించే తీర్మానం రేపటి సమావేశంలో ప్రతిపాదించ బడవచ్చు. అయితే యీ వ్యవధి ఒక నెల కన్నా ఎక్కువ ఉండదని తెలుస్తోంది.

ప్రత్యేక గిరిజన రాష్ట్రాన్ని ఏర్పాటుచేస్తే తప్ప తాము సంతృప్తి చెందేది లేదన్న నిర్ణయాన్ని కూడా యీ పార్టీ ప్రకటించవచ్చు.

గత మూడు రోజులుగా జరుగుతున్న చర్చలలో రెండు విభిన్నమైన అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. వెంటనే ప్రత్యక్ష చర్య అని ఒక వర్గం వాదిస్తోంది. ఈ చర్యను వాయిదా వేయాలని రెండవ వర్గం భావిస్తోంది. దీనికి రాజీగా పై అంగీకారానికి వచ్చినట్లు భావించబడుతోంది.

యువతరంవారు వాయిదాకు అంగీకరించడంలేదు. కాని పార్టీ అగ్ర నాయకులు వాయిదాను కోరారు.

ఈ చర్చలో పాల్గొన్న సభ్యులంతా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఆలస్యాన్ని విమర్శించారు.

పార్టీ కార్యదర్శి ఖండన

భారత ప్రభుత్వానికి మరి కొంత వ్యవధి యివ్వాలని మహాసభ అంగీకరానికి రాలేదని, యీ మేరకు వెలువడిన వార్తను తాము ఖండిస్తున్నామనీ అఖిల పార్టీ గిరిజన మహాసభ కార్యదర్శి స్టాన్లీనికొల్స్ తెప్పారు. ఈ విషయమై యింకా చర్చలు సాగుతున్నాయన్నారు.

జెనీవా, జూన్ 28: అణ్వస్త్ర రాకెట్ల నిర్మాణం తగ్గించే సమస్యపై అమెరికా, రష్యాల మధ్య ఒకవేళ చర్చలు జరిగినా అవి అతి రహస్యంగానే జరుగు తాయని నిరాయుధీకరణ అధికారులు నిన్న ఇక్కడ తెలియజేశారు.

అమెరికాలో తుపాకుల కంట్రోలు బిల్లు

ప్రస్తుతానికి వాయిదా

వాషింగ్టన్, జూన్ 28 : తుపాకుల కంట్రోలుబిల్లును అమెరికా కాంగ్రెసు (పార్లమెంటు) ఈ సమావేశకాలంలో ఆమోదించే అవకాశాలు సన్నగిలినవి.

ఈ బిల్లుపై తగుచర్య గైకొనడాన్ని సెనెట్‌లోని న్యాయపరంగా సంఘం మరొక సారి వాయిదా వేసింది. బిల్లుపరిశీలనను వాయిదా వేయాలన్న తీర్మానాన్ని సెనెట్ ఉపసంఘం 7—5 వోట్ల తేడాతో ఆమోదించింది.

అన్నిరకాల ఆయుధాల రిజిస్ట్రేషన్, వాటిని వినియోగించేవారి లైసెన్సుల రిజిస్ట్రేషన్ జరగాలన్న సవరణను డెమొక్రాట్ సభ్యుడు జోసెఫ్ టైడింగ్స్ ప్రతిపాదించగా దాన్ని బిల్లులో చేర్చారు.

హరిజన హాస్టళ్ళ నిర్వహణ పరిశీలనకు కమిటీ ఏర్పాటు

త్వరలో జరుగగల సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, జూన్ 28 :

రాష్ట్రంలో ప్రభుత్వ హరిజన హాస్టళ్లు, సబ్సిడీలతో నిర్వహించబడే హరిజన హాస్టళ్లు ఏవిధంగా పని చేస్తున్నవీ పరిశీలించడానికి త్వరలో ఒక కమిటీ ఏర్పాటుకాగలదు.

నిన్న సాయంకాలం ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతను జరిగిన రాష్ట్ర సాంఘిక సంక్షేమ సలహా సంఘం సమావేశంలో పై కమిటీ ఏర్పాటు చేయాలనే ఏకాభిప్రాయం వ్యక్తం అయింది.

స్వాతంత్ర్యం వచ్చి 20 సంవత్సరాలయినా ఇంకా అస్పృశ్యత తొలగిపోకుండా వుండటం పట్ల పలువురు సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు.

శాసనసభ్యుడు శ్రీ పోతుల గున్నయ్య, శ్రీకాకుళంలో ఒక మున్సిఫ్ మేజిస్ట్రేటు హరిజనుడయి వుండటంవలన ఆయనకు అద్దెకు ఇల్లు దొరకలేదు అని ఆరోపించారు.

హరిజనులకు అన్నివిధాలా సహాయం చేయబడుతుందని సభ్యులనుద్దేశించి ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి బ్రహ్మానంద ఇచ్చారు. కడచిన 3 ప్రణాళికలలోను, నాల్గవ ప్రణాళికలోను హరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం ఏవిధంగా ద్రవ్యం ఖర్చుచేసిందీ సవివరంగా వివరించారు.

గృహనిర్మాణబోర్డు గృహాల కేటాయింపులో కొంతశాతం హరిజనులకోరకు రిజర్వు చేసి వుంచే విషయం పరిశీలించుటకు సభ్యుల సూచనలను విన్నమీదట ముఖ్యమంత్రి అంగీకరించారు. రాష్ట్రంలో హరిజనులు, షెడ్యూల్డ్ కులాల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో సంకల్పించిందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రస్థాయిలోను, జిల్లాస్థాయిలోను ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగం రిజర్వేషనుల సమస్యనుగా హరిజనుల అన్నిసమస్యలు గురించి పరిశీలించగలదనీ, హరిజనులకు దాదాలలో న్యాయవాది సహాయం లభింపజేయటానికి కోర్టు ప్రధాన అధికారిపద్ద కొంత మొత్తం వుంచే ప్రతిపాదనకూడ ప్రభుత్వం పరిశీలించగలదనీ ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

ప్రతిసెలా సవర్ణ హిందువులు, హరిజనులతో విందులు వినోదాలలో కలసి పాల్గొనేందుకు "హరిజన్‌రోజు" జరపటం తిరిగి ప్రారంభించే విషయం కూడా ప్రభుత్వం పరిశీలించగలదని శ్రీయుతులు పోతులగున్నయ్య వేముల కూర్మయ్య, నంబూరి శ్రీనివాసరావు గార్ల సూచనదృష్ట్యా ముఖ్యమంత్రి తెలియజేశారు.

అధికార, అధికారేతరులు హాజరయిన యీ సమావేశానికి శ్రీ డి. ప్రకాశం, శ్రీ నన్నపనేని వెంకయ్య, శ్రీ కటారి మునుస్వామి, శ్రీయుతులు ఈశ్వరీబాయ్, సుమిత్ర, సంగం లక్ష్మీబాయ్ విచ్చేశారు.

ఎం. పి. ల పెన్షన్ల తీర్మానం

1 వ. పేజీ తరువాయి

పెన్షన్ల ఉల్లంఘన ప్రశ్నయే లేదు. శాసన సభ ఒక తీర్మానాన్ని ఆమోదించి, ఆ సభ్యులపై చర్య తీసికోవలసినదిగా లోక్‌సభను కోరవచ్చు.

(యు. ఎన్. ఐ)

పెట్రియెట్ లేఖరిపై హక్కుల తీర్మానం

హైదరాబాదు, జూన్ 28 : బాధ్యత గల గిన ఒక గౌరవ సభ్యుడు, మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిని అప్రతిష్ఠ పాలుచేసే పద్ధతిలో పార్లమెంటులో పరిజనులకు సంబంధించి నిరాధారమైన వ్యాఖ్యానాలు కొన్ని ఆయన చేసినట్లుగా వ్రాశాడని పెట్రియట్ పత్రిక ఒక ఇంగ్లీషు దినపత్రిక విలేకరి శ్రీ డి. సీతారాం పైన నేడు ఆంధ్రప్రదేశ్ శాసన సభలో కొందరు హరిజన ప్రతినిధులతో సహా పన్నెండు మంది సభ్యులు హక్కుల తీర్మానాన్ని ప్రతిపాదించారు.

ఈ తీర్మానంపైన చర్చను అనుమతించాలా లేదా అన్న విషయంపైన తమ నిర్ణయం జూలై 1 వ తేదీన యివ్వనున్నదని సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ప్రకటించారు.

శ్రీ తిమ్మారెడ్డి చేసినట్లు ప్రచురితమైన వ్యాఖ్యానాలు ఆయనకు అగౌరవాన్ని తేవటమే గాకుండా ప్రజలలో అసవరమైన కల్లోలాన్ని రేకెత్తించినవని తీర్మానాన్ని ప్రతిపాదించిన సభ్యులు శ్రీయుతులు ఎం. బి. రాజారావు, సి. హెచ్. మల్లికార్జున, ఎ. రామిరెడ్డి, టి. నాగేశ్వరరావు, కె. సోమేశ్వరరావు, డా. టి. ఎ. ఎస్. చంద్రతిరావు, జి. వెంకటరెడ్డి (కాం) శ్రీ డి. వెంకటేశం (పి. డి. పి) ప్రభృతులు అన్నారు.

పార్టీ సమావేశాలలోగాని, పత్రికా ప్రతినిధుల సమావేశాలలోగాని, శాసనసభ బయట మరెక్కడా గాని ఒక సభ్యుడు ఏమి ప్రకటనలు చేసినా అవి సభా హక్కులకు సంబంధించినవి కావని సభాపతి అన్నారు. అందువల్ల తమపై మోపబడిన వ్యాఖ్యానాల విషయంలో మంత్రి (శ్రీ తిమ్మారెడ్డి) కోర్టులో పరువు నష్టం దావా చేయవచ్చునని శ్రీ సుబ్బారెడ్డి సూచించారు.

మంత్రిగారు తమ ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నదనుకుని ఉంటే కోర్టులో దావా వేసి ఉండవచ్చునని శ్రీ సి. వి. కె. రావు (ఇం) కూడా అన్నారు.

ప్రతిపక్ష సభ్యులు కొందరు యీ వ్యవహారంపైన కొన్ని వాయిదా తీర్మానాలు నంపి ఉన్నారనీ, వాటిలో బాటుగానే కలిసి యీ విషయాన్ని చర్చించవచ్చుననీ, అందువల్ల కుణ్ణంగా చర్చించటానికి అవకాశం ఉంటుందనీ శ్రీ బి. రత్న సభాపతి (పి. ఎస్.) అన్నారు.

ఈ తీర్మానాలు అన్నీ ఒకదానిలో మరొకటి సంబంధించి ఉన్నవనీ అయితే అన్నదు సభ ముందువున్న హక్కుల తీర్మానంలో చర్చకు అనుమతించటానికి అవసరమైన ప్రాథమిక కారణం ఉన్నదో లేదో తెలుసుకొనగోరుతున్నామని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

శ్రీ బి. వెంకటరెడ్డి (కాంగ్రెస్) మాట్లాడుతూ, తీర్మానంపై చర్చకు అనుమతించాలనీ, లేని పక్షంలో దేశంలో ఏ శాసన సభ్యునికీ యిబ్బందులే ప్రత్యేక ప్రచురణలు సంబంధించినవనీ, వారిదారి ఉండదనీ, మద్రాసులో శ్రీ సుబ్రహ్మణ్యం చేసు ఒకటి పేర్కొంటూ సభ్యులు ఒకటుచేసిన ప్రకటనలు కూడా సుప్రీంకోర్టు తీర్పు యిచ్చినదని మద్రాసు హైకోర్టు తీర్పు యిచ్చినదని ఆయన చెప్పారు.

వాషింగ్టన్, జూన్ 28: అమెరికాలో పారిశ్రామిక ఉద్యమం నాయకుడు లెవెలిండు రాష్ట్ర అటార్నీ జెనరల్ పదవిలో నిన్నటినుంచి నిరాహార దీక్ష ప్రారంభించారు.

పేదవారి అవసరాలను అమెరికా దృష్టికి తెచ్చేటట్లు చేయడానికి తాను నిరాహారదీక్ష ప్రారంభించానని ఆయన ప్రకటించారు.

తనకు ఇష్టపడిన 20 రోజులలోపు మిగిలిన 18 రోజులు నిరాహారదీక్ష సాగిస్తా[illegible]



మైసూరు ప్రభుత్వము

పి. డబ్ల్యు. డి

నోటిఫికేషన్

బరికోప్‌వద్ద మలప్రభ రిజర్వాయరునకు అడ్డముగా ఒక వంతెన (అప్రెచెస్‌తో సహా) నిర్మించుటకై ముక్తసరిగా ఒక టెండరు నోటిఫికేషన్ అనేక పత్రికలందు ప్రకటింపబడినది. సదరు కంట్రాక్టుకు సంబంధించిన టెండరు ఫారములకై కంట్రాక్టర్లందరున్ను మరియు ఫారములున్ను రు. 150 మరియు 3% సేల్సుటాక్సు పోస్టేజికై రు. 5—మాత్రమే పంపుచున్నారు. కానీ, ఈ టెండర్లు డూప్లికేటులో పంపవలెను గాన కంట్రాక్టర్లు సదరు రెండు టెండరు కాపీల ఖరీదు క్రింద రు. 309—00 (కాపీ ఒకటికి రు. 150 మరియు 3% సేల్సుటాక్సు చేరి) చెల్లించవలెను. పోస్టు ద్వారా ఫారములు పంపవలెనన్న, అదనముగా రు. 5 పంపవలెను.

(సం.) ఎం. ఎస్. వి. రావు,
ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్,
మంత్రప్రభ రీహాబిలిటేషన్ డివిజన్,
మనోలి.

ఆకాశవాణి

[తెనుగులో వార్తలు ఉ. 7_00 మ. 1_50, సా. 7_00. ఆంగ్లంలో వార్తలు ఉ. 6.40, 8_00 మ. 1_30, సా. 6_00, రా. 9_00]

ఆదివారం, జూన్ 30

హైదరాబాద్ ఎ

(405.4 మీ)

ఉ:—6.30 పండేమాతరం 6.45 భక్తి రంజని 7.15 సంగీత శిక్షణ 7.30 అమరవాణి 7.45 సూక్తిముక్తావళి 9.30 రాధ, జయలక్ష్మి 9 : గ్రాత్రం.

మ:—12.30 కార్మికుల కార్యక్రమము 1.00 రంగవల్లి 1.40 చిత్రసీమ 2.00 చిత్రసీమ 2.15 బాలవినోదం 3.00 "నేరము శిక్ష".

సా:—5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.25 ముఖ్య ప్రకటనలు 6.30 వ్యావసాయిక విషయాలు 7.15 వెలుగుబాట 7.30 చిత్రసీమ 7.45 నిత్య జీవితములో క్రమశిక్షణ 8.15 ఎం. విత్ రంజన్ 8.00 నగరవాణి 8.30 చిత్రసీమ 9.45 దిస్కిత్, పురందర్‌దాస్ కీర్తనలు 10.40 జనగణమన.

హైదరాబాద్ బి

(కడప:—333.3 మీ)
(విశాఖపట్నం:—322.6 మీ)

సా:—5.55 నుండి రా:—11.40 వరకు.

(283 మీ)

ఉ:—2.00 చిత్రతట్‌సే 2.20 సుగంధ సంగీత 2.30 బచ్చాం కలియే.

సా:—7.30 నర్సం 8.00 పాశ్చాత్య సంగీతం 8.30 శాస్త్రీయ సంగీత్ 9.00 చిత్రపట్‌సే 10.00 జనగణమన.

విజయవాడ

(357.1 మీ)

ఉ:—6.00 పండేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.40 పాలం పనులు 7.15 సంగీత శిక్షణ 7.30 అమరవాణి 8.30 బొమ్మరిల్లు.

మ:—12.30 కార్మికుల కార్యక్రమము 1.00 రంగవల్లి 3.00 "నేరము శిక్ష".

సా:—5.55 స్థానిక ప్రకటనలు 6.15 "మోరధ్వజ శిక్ష" 6.45 వెలుగుబాట 7.15 సంగీతం 7.45 [illegible] 8.00 [illegible] 8.15 నిత్య సామర్థ్యము 8.30 [illegible] 10.00 సంగీత కచేరి 10.35 జనగణమన.

మద్రాసు ఎ

(416.7 మీ)

ఉ:—6.00 పండేమాతరం 6.40 వాద్య సంగీతం 7.30 చిత్రగానం 8.00 రాధ, జయలక్ష్మి 8.15 గ్రాత్రం 9.15 చిత్రగీతాలు 10.30 జనగణమన.

మ:—12.30 పి. సులోచన 12.30 సూర్యకాంతి 1.00 కిణ 1.30 వార్తలు 1.45 చిత్రగానం 2.10 పిల్లలకు 3.00 [illegible] 3.30 నాటిక 4.30 సంగీత కచేరి

సా. 5.30 పెళ్లిపై 5.45 [illegible] 6.30 కిణ, పనులు 6.45 చిత్రగానం 8.00 [illegible] 8.30 [illegible] 10.00 [illegible] 11.00 [illegible]

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్స్ (ప్రాజెక్టు) డిపార్టుమెంటు

నెం: రు నోటీసు నెం. 1/68 69

ఈ దిగువ సుదర్శించిన పనులకుగాను సీలువేసిన టెండర్లు రిజిస్టరు కంట్రాక్టర్ల వద్దనుండి శ్రీ నాగార్జునసాగర్ కెనాల్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరు వారిచే, గుంటూరులో వారి ఆఫీసునందు ది 1—8—68 న సాయంత్రము 4 గంటల వరకు తీసుకొనబడును.

పని పేరు	ధరావతు	కంట్రాక్టు కాలపరిమితి	టెండరు షెడ్యూలు ఖరీదు	సేల్సు టాక్సు	మొత్తము	కంట్రాక్టరు తరగతి
	రూ. పై.		రూ. పై.	రు. పై.	రు. పై.	
1. నాగార్జునసాగర్ కుడికాలువ పై. 57/4 + 186 నుండి 58.2 + 186 వరకు త్రవ్వుట.	46,300	18 నెలలు	20—00	0—60	20—60	ప్రథమ తరగతి కంట్రాక్టర్ మాత్రము.
2. డిటో — పై. 59/3 నుండి పై. 60/1 + 440 వరకు.	21,060	12 నెలల	21—00	0—63	21—63	రెండవతరగతి,ఆ పై కంట్రాక్టరు
3. డిటో — పై. 62/6 + 056 నుండి పై. 63/ + 588 వరకు.	11,000	9 నెలలు	17—00	0—51	17—51	మూడవ తరగతి ఆ పై కంట్రాక్టరు
4. డిటో — పై. 63/ + 588 నుండి 64/0 వరకు.	8,000	9 నెలలు	18—00	0—54	18—54	మూడవ తరగతి ఆ పై కంట్రాక్టరు
5. డిటో - 'ఎల్' క్లాసు బ్రిడ్జి పై. 59/4 + 184 వద్ద కట్టుటకు.	4,960	12 నెలలు	17—00	0—51	17—51	మూడవ తరగతి ఆ పై కంట్రాక్టరు

గమనిక :—శ్రీ నాగార్జునసాగర్ కెనాల్ చీఫ్ ఇంజనీరు వారివద్ద 50,000/—లు లమ్సమ్ డిపాజిట్టు చేసి, నిర్ణీతమైన బాండు వ్రాసిన వారు పై సుదర్శించిన ధరావతులో 2/5 వంతు మాత్రమే చెల్లించవచ్చును.

2. టెండరు ఫారములు టక్కొక్క తలికి సేల్సుటాక్సుతోసహా పై సుదర్శించిన డబ్బు ప్రకారము సొమ్ము చెల్లించి నూనిరి టెండరింగ్ ఇంజనీరువారి ఆఫీసునుండి 25—7—68 వేదీ తరువాత పొందవచ్చును. ఈ సొమ్ము ఎట్టి పరిస్థితులలో తిరిగి వాపసు చేయబడదు.

3. టెండరు ఫారములకు దరఖాస్తులు తేది 20—7—68 లోపుగా పంపవలెను.

4. కంట్రాక్టు ఫారము—లమ్సమ్.

5. టెండరు ఫారము ఖరీదు చీఫ్ అండ్ అకౌంట్సు ఆఫీసరు నాగార్జునసాగర్ ప్రాజెక్టు, గుంటూరు వారిపేర స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాలోగాని, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌లోగాని చెల్లించి సదరు డిమాండు డ్రాఫ్టును టెండరు ఫారముతో కలిపి దరఖాస్తులతో పంపవలయును.

గుంటూరు—4
తేది 18—6—68

(సం.) పి. వి. రావు,
సూపరింటెండింగ్ ఇంజనీరు, నాగార్జునసాగర్ [illegible]

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 26

Applications are invited for undermentioned posts. Age as on 1.1.68 must be within the prescribed age limits but is relaxable for Government servants except where otherwise specified. Upper age limit relaxable up to 45 years for displaced persons from East Pakistan who migrated on or after 1.1.64 and repatriates from Burma and Ceylon who migrated on or after 1.6.63 and 1.11.64 respectively. Upper age limit relaxable by five years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self addressed unstamped envelopes for each post at least of size 23 x 10 cms. indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bonafide displaced persons from East Pakistan who migrated on or after 1.1.64. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy. If required candidates must appear for personal interview. Closing date for receipt of applications with crossed Indian Postal Order for Rs. 8 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes) 29th July, 1968 (12th August, 1968 for applicants from abroad and for those residing in the Andaman & Nicobar, Laccadive, Minicoy and Amindivi Islands). Treasury receipts not acceptable.

Post at S. No. 11 permanent. Posts at S. No. 9 permanent but appointment on temporary basis. Posts at S. Nos. 1, 2, 3, 4 and 8 temporary but likely to be made permanent. Posts at S. Nos. 5 and 6 temporary but likely to continue indefinitely. Posts at S. Nos. 7 and 12 temporary but likely to continue. Posts at S. No. 10 temporary.

One post at S. No. 9 reserved for Scheduled Castes candidate. One post at S. No. 10 reserved for Scheduled Tribes candidate. Post at S. No. 5 reserved for Scheduled Castes candidate failing which for Scheduled Tribes candidate. If no suitable candidates from such communities are available, all these posts are to be treated as unreserved.

1. One Director, Grade I, Instruments Research & Development Establishment, Dehra Dun, Defence Research & Development Organization, Ministry of Defence. Pay Rs. 2000—100—2500. Age preferably below 55 years. Qualifications essential (i) High academic qualifications in the field of science concerned, viz., Instrument Technology/Physics (Optics), etc. (ii) Outstanding contribution in design and development and research in the field of Instrument Technology/Physics (Optics), etc., with published papers; and requisite experience of guiding work in the field. (iii) Experience of leading development work in the field of Instrument Technology, etc., to pilot plant stage. (iv) Requisite administrative experience in a responsible capacity connected with scientific and technical institutions and research and development establishments and capacity to run a large

అణ్వస్త్ర రహిత దేశాలసభకు చైనా హాజరుకాం సూచన

న్యూఢిల్లీ, జూన్ 27: ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 28 వరకు జెనీవాలో జరుగనున్న ఐక్యరాజ్యసమితి అణ్వస్త్ర రహిత దేశాల మహాసభకు చైనా హాజరు కాకపోవచ్చునని పరిశీలకులు భావిస్తున్నట్టు బి. బి. సి. నేడు తెలియజేసింది.

ఈ సమావేశానికి తైవాన్‌ను కూడా ఆహ్వానించినందున చైనా హాజరుకాక పోవచ్చునని ఈ పరిశీలకులు అనుకుంటున్నట్లు ఈ రేడియో తెలిపింది.

ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యాన జరిగే సభకు చైనాను ఆహ్వానించడం ఇదే మొదటిసారి. జూన్ 25వ తేదీన ఉథాంట్ పంపిన లేఖలో ఉథాంట్ చైనాను అణ్వస్త్ర రాజ్యంగా ఈ సభకు పరిశీలకునిగా హాజరు కావచ్చునని ఆహ్వానించినట్లు తెలుస్తున్నది. గత సంవత్సరం డిసెంబర్‌లో ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ ఆమోదించిన తీర్మానం షరతులకు లోబడి చైనాకు ఆహ్వానం పంపినట్లు తెలుస్తున్నది.

ఈ మహాసభ అణ్వస్త్ర రహిత దేశాల భద్రతను గురించి, శాంతియుత ప్రయోజనాలకు అణుశక్తి వినియోగాన్ని గురించి చర్చిస్తుంది. ఈ సభకు హాజరు కావడానికి అర్హత గల దేశాలన్నింటికి పంపిన లేఖనే చైనాకు కూడా పంపారు.

అయితే ఈ లేఖను చైనాకు పంపడానికి, ఐక్యరాజ్యసమితిలో చైనాకు ప్రాతినిధ్యం సమస్యకు ఎలాంటి సంబంధంలేదని ఒక ప్రతినిధి అన్నారు. ఐక్యరాజ్యసమితి సంస్థలలో తైవాన్ స్థానంలో చైనాకు ప్రవేశంకల్పించే సమస్య 1950 నుంచి ప్రతి ఏటా సర్వప్రతినిధి సభలో ప్రస్తావనకు వస్తున్నది.

సర్వ ప్రతినిధిసభ తీర్మానాన్ని అనుసరించి ఐక్యరాజ్యసమితి సభ్యులైన అణ్వస్త్ర రహిత దేశాలకు, అంతర్జాతీయ అణుశక్తి సంస్థ సభ్యులకు, కమ్యూనిస్టు చైనాలో సహా అణ్వస్త్ర దేశాలకు ఉథాంట్ లేఖలు పంపారని ఆ ప్రతినిధి అన్నారు. చైనాతో సహా 134 దేశాలకు ఈ లేఖ పంపడం జరిగింది. 124 సమితి సభ్యదేశాలకు, సమితి సభ్యత్వంలేని 9 దేశాలకు దీనిని పంపారు.

25వ తేదీన రవీంద్రభారతిలో జరిగిన కేంద్ర సంక్షేమసంఘం వార్షికోత్సవసందర్భంగా ప్రసంగిస్తున్న గవర్నరు శ్రీ ఖండూభాయ్ దేశాయ్

వంగా సోట రెడ్డి

బాబూ ! ఈ ప్రకటన చూసిన వెంటనే నీవు ఇంటికి రావలెను. మీ అమ్మ చాలా బెంగపడియున్నది. నిన్ను ఏమీ అనము. ఈపోటోలోనికు రవాడు వారంరోజులక్రిందట ఇల్లువదలి వెళ్లినాడు. 15సం. చామనచాయ, 4'—8''ఎత్తు, బక్కపల్చన, సమ్మరు క్రాపు, జాడ తెలిసి తీసుకొచ్చి అప్పజెప్పినవారికి 116లు బహుమతిఇచ్చెదము. వంగా అప్పిరెడ్డి, మున్నంగి పోస్టు, తెనాలి తాలూకా, గుంటూరు జిల్లా.

హిందీలో కాలేజి చదువులకు కేంద్ర ఉపకారవేతనాలు

హిందీ యేతర ప్రాంతాల విద్యార్థులు 1000మందికి ఏర్పాటు: ఆంధ్రకు 205

న్యూఢిల్లీ, జూన్ 27: కళాశాలలో హిందీలో తమ చదువులను సాగించే హిందీయేతర ప్రాంతాల విద్యార్థులు వేయి మందికి కేంద్ర విద్యాశాఖ 1968—69 లో ఉపకార వేతనాలను ఇస్తోంది.

రాష్ట్రాలవారీగా యీ ఉపకార వేతనాలను యీ దిగువ విధంగా ఇస్తారు.

ఆంధ్రప్రదేశ్—205, అస్సాం —31, గుజరాత్— 54, జమ్ము, కాశ్మీర్— 9, కేరళ 95, మద్రాసు 190, మహారాష్ట్ర 104, మైసూరు 133, ఒరిస్సా 46, పంజాబ్ 28: పశ్చిమబెంగాల్ 92: నాగాలాండ్—1, అండమాన్స్, నికోబార్— 1, చండీఘర్—1, దాద్రా, నాగర్‌హవేలీ— 1, గోవా, డయ్యూ, డామన్ 1, మణిపూర్ 2, పాండిచేరి 1, త్రిపుర 3, లక్కదీవులు 1.

ప్రీయూనివర్సిటీఇంటర్మీడియెట్, మొదటి సంవత్సరం డిగ్రీ కోర్సులలోని హిందీయేతర ప్రాంతాలవిద్యార్థులకు నెలకు రు.50 వంతున హిందీ ప్రాంతాల విద్యార్థులకు నెలకు రు. 80 వంతున యిస్తారు. రెండవ, మూడవ సంవత్సరాల బి. ఎ. కోర్సులోని హిందీయేతర విద్యార్థులకు నెలకు రు. 75 వంతున, హిందీ ప్రాంతాలవిద్యార్థులకునెలకు రు.105 వంతున యిస్తారు. ఎం. ఎ. ఎం. లిట్, పి. హెచ్. డి. లోనివారికి, హిందీ ఉపాధ్యాయుల శిక్షణపొందే హిందీయేతర ప్రాంతాలవారికి నెలకు రు. 100 వంతున, హిందీ ప్రాంతాలవారికి రు. 125 వంతున యిస్తారు.

ఆయా రాష్ట్రాల విద్యాశాఖలనుంచి దరఖాస్తు ఫారాలను పొందవచ్చునని యీ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

1967 వ సంవత్సరానికి ముందు విశ్వవిద్యాలయ పరీక్షలో ఉత్తీర్ణులైనవిద్యార్థులు యీ ఉపకార వేతనాలకు అర్హులు కారు.

వ్యవసాయరంగానికి ఆర్థిక సహాయం

వాణిజ్య, సహకార బ్యాంకుల ఉన్నతాధికారసంఘం ఏర్పాటు

బొంబాయి, జూన్ 26 : దేశంలో వ్యవసాయ సంస్థలకు ఆర్థిక సహాయం చేయుటకై సహకార, వాణిజ్య బ్యాంకుల ఉన్నతాధికార సంప్రదింపుల సంఘం నేడిచ్చుట ఏర్పాటు చేయబడింది.

వ్యవసాయ ఆర్థిక సహాయ రంగంలో వాణిజ్య బ్యాంకులు చేరడం సహకార బ్యాంకుల ప్రతినిధులు హర్షిస్తూ దీనివలన భారత బ్యాంకింగ్ వ్యవస్థలోనే ముఖ్యమైన మార్పు ఏర్పడిందని అన్నారు.

ఎందరి గోవాలవారులవారి
జీవామృతం
ఆరోగ్యమునకు జీవమిచ్చి
అమృతా
స్త్రీల ఆరోగ్యానికి
జాలవాత
బిడ్డల బాధలకు
రక్తవర్ధక
రక్తవృద్ధికి
బ్రహ్మసహాకరం
దగ్గుకు
యిచ్చేధాతువులు-మిలిమిటిడి-మదరాసు-17.

నమ్మకముతో వాడండి
వజ్రములు & నగలు
హామీగల 22క్యారెట్ బంగారు
కలితీలేని వజ్రములు
వీకంసీ జ్యూయలర్స్
వద్ద కొనండి
స్థాపితం : 1893
112, నేతాజీరోడ్, మద్రాస్1
ఏర్‌కండిషన్ సౌ రూమ్
పని వేళలు ఉ: 9—1 &
సా:3—7, ఆదివారం సెలవు.

క్రీడారంగం:

వింబుల్డన్ టెన్నిస్: రష్యా మందంజ

పియరీ బార్త్స్ [ఫ్రాన్సు] పై వ్లాదిమిర్ కొరొట్కొవ్ [రష్యా] విజయం

లండన్, జూన్ 28— వింబుల్డన్ వోపెన్ టెన్నిస్ చాంపియన్‌షిప్ పోటీలలో రష్యన్ ఆటగాడు వ్లాదిమిర్ కొరొట్కోవ్ నిన్న ఫ్రెంచి ప్రొఫెషనల్ ఆటగాడయిన పియరీ బార్త్‌స్‌ను వోడించడంతో ప్రపంచ టెన్నిస్ రంగంలో సోవియెట్ యూనియన్ దినదిన ప్రవర్ధమాన మవుతున్నదన్న విషయం నిరూపితమయింది.

20 సంవత్సరాల వయస్సుగల కొరొట్కోవ్ 1966లోనే వింబుల్డన్ పోటీలో ప్రవేశించాడు.అప్పుడుఅతను జూనియర్స్‌పోటీలలోగెలుపొందాడు. ఈసారి నేరుగా ప్రొఫెషనల్ఆటగాడ్రతో తలపడ్డాడు. అతడు బార్త్‌స్‌తోహోరాహోరిగా ఆడి 2—6, 7—5, 4—6, 7—5, 7—[illegible] గేములతో విజయాన్ని సాధించాడు. వింబుల్డన్ టెన్నిస్ పోటీలలో ఆఖరి 32 మందిలో అతడూ ఒకడై నాడు.

ప్రొఫెషనల్‌గా మంచి పేరుప్రఖ్యాతులు తెచ్చుకున్న వారిలో ఒకడైన బార్త్‌స్ ఈ వారంలో వోడిపోయిన ప్రొఫెషనల్‌లో రెండవ వాడు. అంతకు ముందు యుగోస్లావియాకు చెందిన నిక్కీ పిలిక్ కూడా వోడిపోవడం జరిగింది.

మొన్న రాత్రి వర్షం వల్ల ఆటకు అంతరాయం కలిగే సమయానికి బార్త్‌స్ 2—1 సెట్ల ఆధిక్యతతో వున్నాడు. నిన్న ఉదయం ఆట తిరిగి ప్రారంభమైనప్పుడు బర్త్‌స్ రష్యన్ ఆటగాని దాటికి తట్టుకోలేకపోయాడు. తడిగావున్న కోర్టులో అనేకసార్లు కాలుజారింది. ఒకటి రెండు సార్లు దభీమని పడిపోయాడు కూడా.

బర్త్‌స్ఆట అయిపోయిన తర్వాత కోర్టులో నుంచి బయటకు వెడుతూ, ఆట ఆడడం అసాధ్యంఅని నిస్పృహతో తనలోతాను అనుకోవడం వినిపించింది.

ప్రపంచ ప్రఖ్యాత అమెచ్యూర్ ఆటగాడు మాన్యుయల్ సంతానా (స్పెయిన్) పోలెండు ఆటగాడు టాప్ వోక్కర్‌లు కూడా కొరొట్కోవ్‌తో పాటుగా మూడవ రవుండుకు చేరుకొన్నారు.

మొన్న రాత్రి ఆట ముగిసే సమయానికి 5—7, 5—5 స్కోరుతో వెనుకబడివున్న సంతానా నిన్న ఉదయం పుంజుకొని తన ప్రత్యర్థి అయిన బ్రిటిష్ ఆటగాడు గ్రాహమ్ స్టిథెల్‌ను 5—7,10—8,6—0,6—4 గేములలో వోడించాడు. రెండు సంవత్సరాల క్రితం ఈ టైటిల్‌ను సంపాదించుకొని గత ఏడాది మొదటి రవుండులోనే దెబ్బతిన్న ఈ స్పానిష్ టెన్నిస్ యోధుడు 'సీడింగ్'లో ఆరవవాడిగా వున్నాడు.

"ది ఫ్లయింగ్‌డచ్" (ఎగిరే డచ్చి మనిషి) అనే పేరుగల వోక్కర్ 6—3, 6—0, 7—5 గేములలో బ్రిటిష్ ఆటగాడు మైక్ సాంగ్‌స్టర్‌ను అవలీలగా వోడించాడు. వోక్కర్ బంతి కొట్టిన వేగం, అరడికదిరికలోని చురుకుతనం ప్రేక్షకులను ఆకట్టుకొన్నాయి.

ఈ ఏడాది వింబుల్డన్ చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకోగలదనుకొంటున్న ఆస్ట్రేలియన్ ప్రొఫెషనల్ ఆటగాడు రాడ్లేవర్ రెండువేల స్టెర్లింగుల మొదటి బహుమతిని కొట్టేయడం కోసం వేగంగా ముందుకు పురోగమిస్తున్నాడు.

పురుషుల సింగిల్స్ రెండవ రవుండులో లేవర్ అమెరికన్ అమెచ్యూర్ ఆటగాడు స్టాన్ స్మిత్ (అమెరికాలో 7వ శ్రేణి ఆటగాడు) ను 6—3, 6—4, 6—4 గేములతో వోడించాడు.

పురుషుల క్రికెట్‌లో ఆస్ట్రేలియా గెలుపు

సౌథాంప్టన్, జూన్ 28: ఆస్ట్రేలియా, ఎసెక్స్‌లమధ్య ఇక్కడ జరిగిన మూడురోజుల క్రికెట్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా బ్యాట్స్‌మన్స్ 5వ వరుసల ఆధిక్యతతో గెలుపొందింది.

తుది స్కోరు : ఎసెక్స్ 140, 220 పరుగులు. ఆస్ట్రేలియా 320 పరుగులు.

3000 మైళ్ళ పడవ పందెం

న్యూపోర్ట్, (రోడ్ ఐలాండ్) జూన్ 28— ఇంగ్లాండులోని ప్లిమౌత్ నుంచి మూడువేల మైళ్ల దూరంలోగల న్యూపోర్టు చేరుకోవడానికి జరిగిన పడవపందెంలో బ్రిటిషుఉపాధ్యాయుడు జెఫ్రీ విలియమ్స్ మొదటివాడుగా వచ్చాడు.

ఈ పందెంలో పాల్గొనేవారు ఏకాకిగా పడవను నడపవలసివుంది. "సర్ థామస్ లిప్టన్" అనే పేరుగల పడవలో జూన్ ఒకటవ తేదీన బయల్దేరిన విలియమ్స్ 25 రోజుల 19 గంటల 33 నిమిషాలసేపు ప్రయాణం చేసి అట్లాంటిక్ సముద్రాన్నిదాటి నిన్న ఉదయం 2—33 గంటలకు ఈ రేవు చేరుకున్నాడు.

యాత్ర చివరలో విలియమ్స్ అవలంబించిన వైఖరి విషయం ప్రశ్నార్థం కావడంతో అతడని అధికారయుతంగా విజేతగా ప్రకటిస్తారో లేదో వెంటనే తెలియలేదు. తాను మొత్తంమీద నాలుగువేల మైళ్ళు ప్రయాణం చేశానని, మధ్యలో రోజుకు 217 మైళ్ళ చొప్పున పడవ నడిచిందని విలియమ్స్ తెలిపాడు. విలియమ్స్ వెనుక డక్కిడ్రాఫికాకు చెందిన బ్రూస్ డాలింగ్ పడవ వస్తోంది.

పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం కృషి

గంగవ్ కేబుల్స్‌కు ప్రారంభోత్సవం చేస్తూ ముఖ్యమంత్రి వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 28: ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక వాతావరణం నెలకొల్పడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని కొంతవరకు తాము కృతకృత్యులమైనామని, యింకా చేయవలసింది చాల ఉన్నదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

పై లక్ష్య సాధనకు ప్రభుత్వం అనేక సంస్థలు నెలకొల్పుతున్నదని, అయిదు కోట్ల రూపాయల పెట్టుబడితో వ్యవసాయ పారిశ్రామిక సంస్థ నెలకొల్పిందని ఆయన అన్నారు.

రాగల కొద్ది సంవత్సరాలలో పారిశ్రామిక రంగంలో ఆంధ్రప్రదేశ్ ఒక స్థాయికి రాగలదన్న విశ్వాసాన్ని ముఖ్యమంత్రి వ్యక్త పరచారు. ఏదో కొంత జరిగిందని ప్రతివారు భావించగలరన్న విశ్వాసాన్ని కూడా ఆయన వెలిబుచ్చారు.

రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో వ్యవసాయం బాగా అభివృద్ధి చెందిందని మొత్తం మీద అది చాల బాగున్నదని శ్రీ బ్రహ్మానంద రెడ్డిఅన్నారు. వీటిని పరిశ్రమలవైపు ఆకర్షించి మరింత సంపదను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

అభివృద్ధికి సంబంధించినంత వరకు ప్రతివారు నిగ్రహం కోల్పోతున్నారని పనులు జరగాలన్న ఆత్రుతతో ఉన్నారని చెప్పారు. గతంలో ఆంధ్రప్రదేశ్‌ను విస్మరించడం జరిగిందని ఇతరులు భావించే విధంగా చేయడం అవసరం. వ్యత్యాసాన్ని తొలగించాలి.

ఉప్పల్ పారిశ్రామిక ప్రాంతంలో గంగవ్ కేబుల్స్ కంపెనీకి ఆయన నిన్న ప్రారంభోత్సవం చేశారు. జపాన్ వారి సహకారంతోఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి సంస్థ ప్రయివేటు పారిశ్రామికవేత్తలు యీ సంస్థను నెలకొల్పారు. 50.75 లక్షలతో యీ సంస్థ ప్రారంభమైంది. రాగి, అల్యూమినియం, ఎనామిల్, కాగితం కవరింగ్ గల వైండింగ్ తీగెను తయారు చేస్తారు.

సాధ్యమైనంత వరకు తమ అవసరాలను స్థానికంగా తీర్చుకోవలసిందిగా అన్ని శాఖలను ప్రభుత్వం కోరిందని ముఖ్యమంత్రి సంస్థకు హామీ యిచ్చారు.

ప్రభుత్వం,ప్రయివేటు పారిశ్రామికవేత్తలు కలసి ఏర్పాటు చేసిన మొదటి సంస్థ యిది అని పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి తమ అధ్యక్షోపన్యాసంలో పేర్కొన్నారు. ప్రభుత్వ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ సగం పెట్టుబడి కంపెనీ డైరెక్టర్లు మిగతా సగం పెట్టుబడి పెట్టారు అని అన్నారు.

3.5 కోట్ల రూపాయలతో ప్రభుత్వ పారిశ్రామికాభివృద్ధి సంస్థ ప్రారంభమైనా ఇంతవరకు వివిధ పరిశ్రమలకు సాలుగు కోట్ల రూపాయలు ఋణం యిచ్చి ఉందన్నారు. త్వరలోనే ఎరువులు, చమురు, రసాయనాలు, స్పిన్నింగ్ మొదలయిన మూడు సంస్థలు సంయుక్త యాజమాన్యం లో ప్రారంభం కాగలవని శ్రీ గురుమూర్తి అన్నారు.

లిమిటెడ్ పోర్ట్ అసోసియేటెడ్ గ్లాస్, నిప్పన్ బల్బ్ బేరింగ్ ఫ్యాక్టరీలో సంయుక్త యాజమాన్యం కలదన్నారు.

డైరెక్టర్ల బోర్డు అధ్యక్షుడు శ్రీ ఎం. ఎ. అచ్చాస్ అతిథులకు స్వాగతం చెప్పారు. మేనేజింగ్ డైరెక్టరు శ్రీ టి. జి. వి. నాయుడు సంక్షిప్త నివేదికను సమర్పించారు. జపాన్ ప్రతినిధి శ్రీ మొసైవ్ శుభాకాంక్షలు తెలిపారు. పారిశ్రామికాభివృద్ధి సంస్థ అధ్యక్షులు [illegible] కె. పేరు సందర్భంగా [illegible]

టోక్యోలో రైళ్ల నిలిపివేత

టోక్యో, జూన్ 27 : మూడు వేల మంది కార్మికులు, 500 మంది విద్యార్థులు గత రాత్రి టోక్యోలో రద్దీగా ఉండే షింజకూ రైల్వే స్టేషన్‌లో రైలు మార్గాలపై బైటాయింపు సమ్మె జరపడంతో అమెరికాసాయుధ దళాలకు జెట్ ఇంధనాన్ని, పౌడర్‌ను తీసుకొని పోతున్న వాటితో సహా 65 గూడ్సు రైళ్లు, 10 ప్రయాణికుల రైళ్లు నిలిచిపోయాయి.

వియత్నాంలో యుద్ధ నిర్వహణకు జెట్ ఇంధనాన్ని పౌడర్‌ను సమ్మెలు చేసేందుకు, రైళ్లు ట్రాఫిక్‌ను నెలచినందుకు నిరసనగా ఈ సమ్మె జరిగింది.

తాజా శుభవార్త !
ఆంధ్రప్రదేశ్‌నందున్నూ, భారతదేశమునందున్నూ, ప్రథమముగా మిక్కిలి మన్నికగలదియూ, త్వరగా తుప్పు నిరోధించునది. అల్యూమినైజిడ్ అయిరన్ వైర్ తయారు చేయుచున్నామని తెలియజేయుటకు మిక్కిలిసంతోషించుచున్నాము. మరియు అల్యూమినైజిడ్ అయిరన్‌వైర్‌తో ముండ్లతీగె (Barbed wire)ను కూడా తయారు చేయుచున్నాము. గేల్వనైజిడ్‌వైర్‌కన్న యెక్కువ కాలము తుప్పును నిరోధించును.
(Under licence from N R. D. C, New Delhi, using patents developed by N M L. Jamshedpur) వివరములకు సంప్రదించండి :
Tel : Add : ALUMNISING Phone : 31
శ్రీ వెంకటదుర్గా అల్యూమినైజింగ్ వర్క్స్,
నందిగామ P. O. కృష్ణా జిల్లా, ఆంధ్ర.

పట్టభద్రుల నిరసన

రాష్ట్రప్రభుత్వం పట్టభద్రులపట్ల చూపుతున్న నిర్లక్ష్యానికి తగిన సమాధానం చెప్పేటకాలం వచ్చింది. ఉపాధ్యాయుల వేతనాలుఅయితేనేం వారి ఉద్యోగ కాలపరిమితి అయితేనేం, వారిని ఉద్యోగాలనుండి హఠాత్తుగా తొలగించడంఅయితేనేం,అల్లా గేజెటెడ్ ఉద్యోగులపట్లచూపించే పెడధోరణి వైఖరిఅయితేనేంలేదాపట్టభద్రులైనఇంజినీర్లనిరుద్యోగసమస్యలపట్లచేనేం, రాష్ట్రప్రభుత్వం ఒకనిర్ణీతమైన కార్యక్రమంచేత సమస్యను మరింత జటిలం చేస్తున్నది. పట్టభద్రులైన వారంతా రాబోయే ఎన్నికలలో దీనికి నిరసన తెలియజేయాలి.

నాకు వేసే ప్రతి ఒక్క వోటు నిరసనను తెలియజేసుంది.

CHANDALADA VEERABHADRA RAO
B. Sc., (Hon) M.S.I.E, (New York)
East and West Godavari Dts., Graduates' Constituency candidate

2 వ వారం
యన్.రంగారావు సమర్పించు శ్రీదేవి కంబైన్స్
చుట్టరికాలు
మాటలు: పాలగుమ్మి పద్మరాజు
సంగీతం: ఘంటసాల
కెమెరా: చిట్టిబాబు • ఆర్.వాలి
ఎడిటింగ్: బి.గోపాలరావు
నిర్వహణ: యన్.వి. సత్యనారాయణ.
తోట రంగారావు
దర్శకత్వం: పేకేటి శివరామ్, B.A.,
నిర్మాత: తోట సుబ్బారావు
ఆంధ్ర: జోతి • సిడెడ్ నవభారత్
సైజాం: దివ్యదర్శన్

1968 జులై నెల వేలం కార్యక్రమం

ఈ క్రింది స్టోర్సు బహిరంగ వేలమున విక్రయించబడును

1. వేలముతేది, కాలము : 2—7—1968 మరియు 3—7—1968 ఉ. 10గం.
   వేలముజరుగు స్థలము : 2 & 3, సబ్‌డిపో, సెంట్రల్ వెహికల్ డిపో, ఆవడి.
   స్టోర్సు : లారీ3 టన్4 × 4 జి.ఎస్. శక్తిమన్, లారీ 3 టన్4 × 2 జి. ఎస్. ఎం. బి., బెడ్‌పోర్డు, డాడ్జి, చెవర్లట్. లారీ 3 టన్ 4 × 4 స్టుడిబేకర్, డాడ్జి, బెడ్‌పోర్డు, కారు 4 × 4 విల్లీస్ 4 × 2 డాడ్జి, ట్రక్ 1 టన్ 4 × 2 జి. ఎస్. డాడ్జి విల్లీస్, ట్రాక్టరు 4 × 2 పోర్డుసన్, ట్రాక్టరు 4 × 2 ఫర్ 6టన్ సెమిట్రైలర్, ట్రాక్టరు 4 × 4 మెక్‌మోడిఫైడ్ మెటాడర్, క్రాస్లీ, ఫెర్గూసన్ మోటార్ సైకిల్ ట్రయుంఫ్, రాయల్ ఎన్‌ఫీల్డ్, మాన్‌రెస్‌ట్రక్ 4 × 2 పోర్డు సిగ్నల్ బెడ్‌పోర్డు, చెవర్లట్, 4 × 4 పోర్డ్, చెవర్లట్, డాడ్జి, అంబులెన్సు, 4 స్టర్ 4 × 4 పోర్డు, చెవర్లట్ కారు 4 × 2 Lt Uty ఆస్టిన్, లారీ 4 × 2 ఆస్టిన్ లారీ 2టన్ 4 × 2 ఆస్టిన్ (సుమారు 418 నెం.)
2. వేలముతేది, కాలము : 4—7—1968 ఉ. 10 గంటలు.
   వేలముజరుగు స్థలము : ఇంజినీర్ స్టోర్స్ డిపో, ఆవడి.
   స్టోర్సు : వోవర్ హెడ్ ట్రావెలింగ్ క్రేనుకు విడిభాగములు, వోవర్ హెడ్ ట్రావెలింగ్ క్రేనుయొక్క కాంపొనెంట్స్, వోవర్ హెడ్ ట్రావెలింగ్ ఎలెక్ట్రికల్ స్పాన్ పైపులు. ఎం. ఎస్. ఫ్లాంగెడ్, ట్యూబింగ్స్ వగైరా. గేజి వోవర్‌వైరు. మస్కిటోమాటింగ్, వైర్ డక్కన్ విల్లీ లోకోమోటివ్, ట్యూబింగ్ వెల్ డ్రిప్ బ్యూటర్లు బిటుమన్, ట్రాలీ వగైరా.
3. వేలముతేది, కాలము : 9—7—1968 ఉ. 10 గంటలు.
   వేలముజరుగు స్థలము : 23ఇ, ఏర్‌పోర్టు స్టేషన్, ఆవడి.
   స్టోర్సు : వివిధ పరిమాణములలో మస్కిటోబూట్లు, డిన్నరు స్టీల్ ప్లేట్లు, ఆసెంబ్లీ కుకింగ్‌సెట్ వగైరా.
4. వేలముతేది, కాలము : పై కార్యక్రమము ముగిసిన పిమ్మట.
   వేలముజరుగు స్థలము : నెం. 8, బెస్‌రిపేర్ డిపో, ఏర్‌పోర్టు స్టేషన్, ఆవడి.
   స్టోర్సు : బాటరీలు 111 నెంబర్లు.
5. వేలముతేది, కాలము : 18—7—1968 మ. 2 గంటలు.
   వేలముజరుగు స్థలము : ది గారిసన్ ఇంజినీర్స్ ఆఫీసు, ఎం. టి. యార్డు, మడ్‌పోర్టు, సికింద్రాబాద్.
   స్టోర్సు : మోటారుసైకిల్ సోలో 350 సి సి మాన్‌రెస్ (6 నెంబర్లు).
6. వేలముతేది, కాలము : 19—7—1968 ఉ. 10—30 గంటలు.
   వేలముజరుగు స్థలము : జియరాజికల్ సర్వేఆఫ్ ఇండియా ఆఫీసు, 6—3—1101, సోమాజిగూడ, హైదరాబాద్.
   స్టోర్సు : హూక్‌జాస్—112 బిటములు, టెంటులు—85 నెంబర్లు.
7. వేలముతేది, కాలము : 29—7—1968 ఉ. 10 గంటలు.
   వేలముజరుగు స్థలము : ఇంజినీర్—ఇన్‌ఛార్జి (ఎం. బి)వారి ఆఫీసు, గవర్నర్‌మెంట్ ఆఫ్ ఇండియా, హోవర్సీస్ కమ్యూనికేషన్ సర్వీస్, సెంట్రల్ టెలిగ్రాఫ్ ఆఫీసు, క్వాడ్రాంగిల్, మద్రాసు—1.
   స్టోర్సు : నోర్సు విడిభాగములు, కేబుల్ ఎక్విప్‌మెంట్, ఇంక్ రికార్డర్, రికార్డర్స్ అల్‌డ్యులేటర్సు, రిఫర్‌ఫరేటర్ జి. ఎస్. టి. ట్రాన్స్‌మిటర్, నోర్సు కీబోర్డు ఫర్‌ఫరేటర్ వగైరా (1377 బిటములు).

పై తెలిపిన బిటములలో వరుస నెంబరు 1కి సంబంధించిన వేలము అమ్మకము యొక్క షరతులు, షరతులు ఆక్షనర్స్ మెస్సర్స్ ముర్రేస్ అండ్ కంపెనీ, నెం. 5, తంబుచెట్టివీధి, మద్రాసు—1 వారి నుంచియు, వరుస నెం. 2 నుంచి 7 వరకుగల ఆయిటములకు మెస్సర్స్ చంద్రదుణి లిండ్ కంపెనీ, 117, ఆర్మీనియన్‌వీధి, మద్రాసు—1 వారినుంచియు పొందవచ్చును.

స్టాక్ హోల్డింగ్ ఆఫీసరు పూర్వానుమతితో వేలంరోజుకి రెండు రోజులు ముందుగా ఆయా స్థలములలో స్టోర్సు అవిని చేసుకొనవచ్చును.

డైరెక్టరేట్ ఆఫ్ సప్లయిస్ & డిస్పోజల్స్
'శాస్త్రి భవన్'
నెం. 35, హాడోస్ రోడ్, నుంగంబాక్కం,
మద్రాసు—6.

davp. 68/154

Printed and Published for Nageswara Rao Estatee Private Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhinagar Vijayawada-3. Editor S. Sambhu Prasad. Phone: Vijayawada 5667, 5226.